

నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
బుధవారం 8-5-2024 పేజీలు6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం




- ఆంధ్ర రాష్ట్రంలో59 నెలల్లో అనేక మార్పులు తెచ్చాము

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణం అడ్డుకున్నాం:సీఎం

గాజువాక, మే 7 మేజర్ న్యూస్:గాజువాకలో జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రచార సభకు భారీ జనాదరణ పొందింది. సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అడ్డుకున్నాం కాబట్టే ప్రైవేటీకరణ ఆగిందన్నారు.జగన్ పేరు చెబితే ప్రజల కు అనేక పథకాలు గుర్తుకు వస్తాయని 2 లక్షల 31 వేల ఉద్యోగులు 59 నెలల్లో ఇచ్చామన్నారు. 2019 ఎన్నికలమ్యాన్ పేస్టోలో ఇచ్చిన హామీలు 99 శాతం పూర్తి చేసామన్నారు.14 ఏళ్ల ముఖ్యమంత్రి గా ఉన్న చంద్రబాబు ప్రవేశపెట్టిన ఒక పథకమైన గుర్తుకు వస్తుందా అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర మూలపేట లో సీ పోర్టు వేగంగా తయారు అవుతుందనీ మరో నాలుగు సీ పోర్టు నిర్మిస్తున్నామన్నారు.ఉత్తరాంధ్ర ఎలా అభివృద్ధి చెందిందో మీరే చెప్పాలని ప్రజల్ని అడిగారు.మీ ఇంటి వద్దకే అన్ని పథకాలు వస్తున్నాయి లేదా సీఎం జగన్ అన్నారు.జూన్ 4 విశాఖ లోనే ప్రమాణ స్వీకారం చేస్తానుఇక్కడ నుండే పాలన చేస్తానన్నారు.ఉద్దానం సమస్య దశాబ్దాలుగా ఉందనీ ఎవరైనా పట్టించుకున్నారా అని అడిగారు .మీ బిడ్డ వచ్చిన తర్వాత 80కోట్ల తో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ హాస్పిటల్ కట్టమన్నారు.మంచి నీరు సదుపాయాలు ప్రతి ఇంటికి ఇచ్చామనీఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యలకు న్యాయం చేశామనీ తెలిపారు.మూడు వేల గ్రామంలో ఫైబర్ గ్రిడ్ ఏర్పాటు చేశామనీ,ఉత్తరాంధ్ర లో 4 మెడికల్ కాలేజ్ లు వస్తున్నాయనీ, దాదాపు నిర్మాణం దశ పూర్తి కావస్తున్నాయని5 మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కడుతున్నామనీ అవి మిగతా 2లో



# విశాఖను ఐటి రాజధానిగా అభివృద్ధి చేస్తాం..

-5కోట్లమంది ఆంధ్రులు గర్వపడేలా అమరావతి రాజధాని నిర్మిస్తాం!
-కుటుంబసభ్యులే నమ్మని జగన్ ను 5కోట్లమంది ప్రజలెలా నమ్మాలి?
-కూల్చడం మా బ్లడ్ లో లేదు, రుషికొండను ప్రజావసరాలకే వినియోగిస్తాం
-ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ సొమ్మంతా ఏ పందికొక్కులు తిన్నాయో చెప్పాలి
-విజయనగరం యువగళం సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్



విజయనగరం బ్యూరో, మే 7, మేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికల్లో కూటమి విజయదుందుభి మోగించి ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖపట్నాన్ని ఐటి రాజధానిగా తీర్చిదిద్దుతామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. విజయనగరం ఎంఆర్ స్టేడియం గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన యువగళం సభలో యువనేత పాల్గొన్నారు. కార్యక్రమానికి జర్నలిస్టు గోపి యాంకర్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... అధికారంలోకి వచ్చాక మూడునెలలకే జగన్ మూడు ముక్కలాట మొదలెట్టారు. కర్నూలు న్యాయరాజధాని, ఉత్తరాంధ్రకు పరిపాలన రాజధాని, లెజిస్లేటివ్ క్యాపిటల్ గా అమరావతి అన్నారు. కర్నూలులో ఒక్క ఇటుకలేదు, అమరావతిని మిగతా 2లో



# మాటలే.. మూటల్లేవు..!

రూ.కోట్లు పంచిస్తాడని వివిధ సామాజికవర్గాల నాయకులు వెంపర్లు
-నేటికి వారికి మొండి చెయ్యే....
-సీఎం రమేష్ తీరుపై భగ్గుమంటున్న కుల సంఘాల నేతలు



అనకాపల్లి, మే 7, మేజర్‌న్యూస్: అనకాపల్లిలో ఆయనొస్తే రూ.కోట్లు కుమ్మరిస్తాడంటూ కూటమి నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు. కట్ చేస్తే మాటలు తప్ప...మూటల్లేవన్న నగ్నసత్యం బయటపడింది. దఫా దఫాలుగా వివిధ సామాజికవర్గాలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. మీ సంగతి నేను చూసుకుంటానంటూ సీఎం సార్ హామీ ఇచ్చేసారు. దీంతో కుల సంఘం నాయకులు ఉబ్బితబ్బిబ్బు అయిపోయి మా సంఘం ఓట్లు మీకే నంటూ సంఘీభావం తెలిపారు . పలువురు కుల సంఘాల నేతల నోట్లో మట్టి కొట్టిన ఘనుడు అనకాపల్లి ఎంపి అభ్యర్థి సీఎం సర్. మీకు అది చేస్తాం, ఇది చేస్తాం అని నమ్మబలికి నేటి వరకు ఏమీ చేయకపోవడంతో పలు కుల సంఘం నాయకులు బయట పడలేక లోలోన రగిలిపోతున్నట్లు భోగట్టా. అంతా ఆర్భాటమే తప్పా అసలు బొక్క అంటూ మరోవైపు కూటమి నాయకులే అంటున్నారు. పక్క పార్లమెంటు నియోజకవర్గాలలో ఇటు వైపు విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం కూటమి ఎంపి అభ్యర్థి భరత్ సైతం అన్నివర్గాలకు న్యాయం చేస్తూ ఇప్పటికే గెలుపు అంచులకు చేరుకున్నారు. మరోవైపు అరకు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి గీత కూడా అన్ని వర్గాల వారితో కలగలుపుగా ఉంటూ విజయం వైపు పరుగులు పెడుతున్నారు. ఒక్క అనకాపల్లి ఎంపీ అభ్యర్థి మాత్రం జిమ్మిక్కులు చేస్తూ గెలుపు కోసం కిందా మీదా పడుతున్నారు. తన చుట్టూ ఉన్న భజనపరుల భజనలకి కొమ్ములాడిస్తూ, మీరు సూపరు.. దూపరు అనేసరికి పచ్చకామెర్లు వచ్చిన వాడిలా అంతా తనకు పచ్చగా కనిపిస్తుంది అని విజయం మాదే అన్నట్లు గాల్లో పేక మేడలు కడుతున్నారని కొంతమంది కూటమి నాయకులు అంటుండడం విశేషం. తిండి లేక కొందరు ఏడిస్తే తిన్నదరక్క మరికొందరు ఏడిచారన్నట్లు ప్రత్యక్ష రాజకీయాల్లో మిగతా 2లో

# మూడు ముక్కలాట..



ఇపుడు మాత్రమే తెలుగు తమ్ముళ్ళు -ఐదేళ్ల పాటు జనసేనదే రాజ్యం
వాడుకో.. వదిలేయ్ -కూటమిలో సుందరపు జిమ్మిక్కులు

అనకాపల్లి, మే 7, మేజర్ న్యూస్: ఎలమంచిలి నియో జకవ ర్గంలో కూటమి పార్టీల మధ్య మూడు ముక్కలాట మహా రసవత్తరంగా సాగు తోంది. కూటమి పార్టీలతో అభ్యర్థి సుందరపు ఆడుతున్న రాజకీయ చదరంగంలో మూడు పార్టీలు బకరాలుగా మారారా? అవుననే అంటున్నారు కూటమిలో కొందరు నాయకులు. తెలుగు తమ్ముళ్లకు ఇపుడు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నానని ఫీలవకండి... గెలిచాక ఐదేళ్ల కాలం మనదే అంటూ ఎలమంచిలి జనసేన అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ జనసేన నాయకులతో చెబుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. కూటమి అభ్యర్థిగా సుందరపు పేరు ఖరారు అయిన దగ్గర్నుంచి ఎలమంచిలి కూటమి పార్టీలలో వింత వాతావరణం నెలకొంది. ఎన్నికల ప్రచారాలలో జనసేన నాయకులు, కార్యకర్తలకు ప్రాధాన్యత కనిపించడం లేదట. ఈ విషయమై నాయకుల దగ్గర కార్యకర్తలు ప్రస్తావించడం జరిగింది. పార్టీ మీద, పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో పిలుపులు లేకపోయినా తిరుగుతున్నామని వాపోతున్నారట. ఈ విషయం సుందరపు వరకూ వెళ్లిందట. అప్పుడు అసలు చిదంబర రహస్యాన్ని సుందరపు బయట పెట్టారట. తెలుగు దేశం సహకారం లేకపోతే గెలుపు సాధ్యం కాదు కనుక వాళ్లకి

డీలా పడుతున్న టీడీపీ, చేరికలతో
# జోరు మీదున్న వైసీపీ



2 లో

నరసన్నపేటలో ఫ్యాన్ జోరు..
# సైకిల్ బేజార్

- అనుకూలమంతా వైసీపీ వైపే..
- ప్రచారంలోనూ వైసీపీ ముందంజ!
- సైలెంట్ ఓటింగ్ అంతా ఫ్యాన్ కే..!!



2 లో



2 లో

హెూం ఓటింగ్ ప్రక్రియ
# పక్కాగా చేపట్టాలి

సీఎం జగన్మోహన్‌రెడ్డి ద్వారానే
# విజన్ విశాఖ సాధ్యం
వైసీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ



# బడ్డుకొండ కాదు... అనకొండే..!

- భోగాపురం నిర్వాశితుల పరిహారం చెల్లింపుల్లో చేతివాటం ! - పైరవీల పేరిట రూ. వంద కోట్లు స్వాహా ! - ఫలితం.. ఐఏఎస్ అధికారిపై తీవ్ర చర్యలు - నెల్లిమర్లలో ఎదురీత



(సూర్య ఉత్తరాంధ్ర ప్రధాన ప్రతినిధి)

విజయనగరం రాజకీయాలకు ఓ చరిత్ర ఉంది. అదే విధంగా అక్కడి ఏపార్టీ రాజకీయ నాయకులైనా సౌమ్యులు. పూర్తిస్థాయి ప్రజా సేవకులుగా పేరు సంపాదించారు. వ్యాపారాలు, పైరవీలు చేయడం నేరంగా భావించేవారు. అలాంటి విద్యల నగరంలో బొడ్డుకొండ అవినీతి తవ్వేకొద్దీ వందల కోట్ల అవినీతి బయటపడుతోంది. పర్యావసనం ఓ ఐఏఎస్ అధికారి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. బడ్డుకొండ దుర్బుద్ధితో ద్వితీయ శ్రేణి నాయకులు పార్టీకి దూరం అయ్యార ని చెప్పక తప్పదు. ఇత గాడు ప్రాతి నిధ్యం వహిస్తున్న నెల్లిమర్ల నియోజకవర్గంలో మండల నేతలు చనమల్లు వెంకట రమణ, అంబటి శ్రీరాములనాయుడులు వైసీపీకి కీలక నేతలుగా చెలామని అయ్యేవారు. ఈ ఇద్దరు నేతల వెనుక బలమైన క్యాడర్ మిగతా 2లో

మైక్రో అబ్జర్వర్లు ప్రతి అంశాన్నీ
# సునిశితంగా పరిశీలించాలి
జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున, సాధారణ పరిశీలకులు అమిత్ శర్మ



విశాఖపట్నం, మే 7, మేజర్‌నూస్: ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర చాలా కీలకమని, వారు ప్రతి అంశాన్నీ సునిశితంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున, సాధారణ పరిశీలకులు అమిత్ శర్మ పేర్కొన్నారు. స్థానిక ఉడా చిల్డ్రన్ ఎరీనాలో మంగళవారం జరిగిన ఒక్క రోజు శిక్షణ సదస్సులో మైక్రో అబ్జర్వర్లను ఉద్దేశించి వారిద్దరూ ప్రసంగించారు. పలు అంశాలపై మార్గనిర్దేశం చేశారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అక్కడ పరిస్థితులను గమనించి నివేదించాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడానికి మైక్రో అబ్జర్వర్లు ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుందని, దీనిని గుర్తు పెట్టుకొని వారంతా బాధ్యతా యుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రత్యక్షంగా పాల్గొనడానికి వీలులేదని ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ అమిత్ శర్మ స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు తు.చ. తప్పకుండా పాటించాలని, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలను నివేదించడానికి మాత్రమే మొబైల్ ఫోన్ వినియోగించాలని సూచించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, డీఈవో చంద్రకళ మాట్లాడుతూ పలు అబ్జర్వర్లకు అవగాహన కల్పించారు.




జై భారత్ పార్టీ
విశాఖ ఉత్తర (NORTH) నియోజకవర్గ శాసన సభ (MLA) అభ్యర్థి
మన గుర్తు
బ్యాటరీ టార్చ్
V.V (JD ) Lakshmi Narayana IPS(Rtd)
వి.వి (జెడి) లక్ష్మీనారాయణ
అధ్యక్షులు, జై భారత్ నేషనల్ పార్టీ .

బ్యాలెట్ నమూన - ( ఇ.వి.ఎమ్ )

| వరుస నెం | అభ్యర్థి పేరు | ఫోటో | గుర్తు | Ballot Unit |
|---|---|---|---|---|
| 1 | | | | |
| 2 | | | | |
| 3 | | | | |
| 4 | | | | |
| 5 | | | | |
| 6 | | | | |
| 7 | | | | |
| 8 | లక్ష్మీనారాయణ వి.వి ( జేడి లక్ష్మీనారాయణ ) | | | |
| 9 | | | | |
| 10 | | | | |

వరుస నెం. 8, బ్యాటరీ టార్చ్ గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి వి.వి (జెడి) లక్ష్మీనారాయణ గారిని అఖండ మెజారిటీతో గెలిపించ ప్రార్థన
ఉత్తర విశాఖ - ఉత్తమ విశాఖ పోలింగ్ తేది - 13 మే 2024
More Details Call : 9849667967, 7631331379, 9110383594

సూర్య
విశాఖపట్నం,బుధవారం 8 మే 2024

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అడ్డుకున్నాం : సీఎం

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు పూర్తి అయ్యాయని భోగాపురం విమానాశ్రయం శరవేగంగా పరుగులు పెడుతుందని ఇవన్నీ అభివృద్ధి కాదా అని అన్నారు.చంద్రబాబు హయం ఇలాంటి అభివృద్ధి ఉందా ఉంటే ఒకటి చెప్పమనండి చూద్దాం అన్నారు.అవ్వా తాతల కు పెన్షన్ నేరుగా ఇంటికి ఇచ్చే వాలంటరీ వ్యవస్థ ను తెచ్చాననీ దుర్మార్గపు తో చంద్రబాబు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసి అవ్వా తాత లకు పెన్షన్లు ఇబ్బందులు పడేలా చేశారన్నారు.మీ ఇంట్లో నా వాళ్ళ న్యాయం జరిగితే నాకు ఓటు వేయండినీ,మీ బిడ్డ రాష్ట్రాన్నీ ముందుకు తీసుకు వెళ్ళడానికి ప్రయత్నం చేస్తుంటేఇంత మంది కూటమి రాష్ట్ర అభివృద్ధికి వెనక్కి తీసులివెళ్లాడనికి నానా తంటాలు పడుతున్నారన్నారు.ప్రతి గ్రామంలో ప్రతి పేద వాడికి ఫ్యామిలీ డాక్టర్లు,ఆరోగ్య శ్రీ ఆరోగ్య ఆసరా కూడా ఇచ్చామన్నారు.ఇది కదా అభివృద్ధి అని అడుగుతూ ఉన్నా అని సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు.నిన్న ప్రదాని మోదీ చేసిన విమర్శల చూస్తుంటే నాకు ఒకటే గుర్తుకు వచ్చిందనీ గత ఎన్నికల్లో దత్తపుత్రుడు,మోదీపోలవరం పై చంద్రబాబు పై అనేక విమర్శలు చేశారనీ ఇప్పుడు చంద్రబాబు కూటమి చేరడంతో బాబు మంచి వాడు అయ్యాడన్నారు . జగన్ అనే ముఖ్యమంత్రి ఒప్పు కోలేదు గానుకే స్టీల్ ప్లాంట్ ప్రవేట్ కరణం చేయలేకపోయారనీఇప్పుడు కూటమి అంతా ఒకటైంది ప్రత్యేక హోదా ఇస్తామని ఎక్కడైనా చెప్పారా అని ప్రజలంతా ఇది గమనించాలన్నారు.మీరు మళ్ళీ టిడిపి కూటమి గెలిస్తే మళ్ళీ స్టీల్ ప్లాంట్ అమ్మేసినట్లే అనిఎందుకు అంటే మీరు టిడిపి గెలిపిస్తే స్టీల్ ప్లాంట్ అమ్మకానికి మీరు ఒప్పుకున్నారని ప్రచారం చేస్తారునీ సీఎం జగన్ అన్నారు.నేను అయితే స్టీల్ ప్లాంట్ ప్రవేట్ పరం జరగనువ్వననీ గాజువాక ప్రజలకు హామీ ఇస్తున్నాను జగన్ అన్నారు .రైల్వే జోన్ కి మనం ఎప్పుడో స్థలం కేటాయించి ఇచ్చాము..ఇచ్చిన స్థలంలో రైల్వే కార్యాలయం కట్టకుండా బీజేపీ డ్రామాలు ఆడుతున్నారన్నారు.గాజువాక లో టిడిపి గెలిస్తే స్టీల్ ప్లాంట్ అమ్మకం తప్పదనీ గాజువాక ప్రజలు అందరూ ఆలోచించండి సీఎం జగన్ కావాలా కూటమి కావాలా అని అడిగారు. గాజువాక నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా గుడివాడ అమర్ నాథ్ నీ, విశాఖపట్నం ఎంపీగా బొత్స ఝాన్సీనీ గెలిపించాలని ఓటర్లను సీఎం జగన్ అభ్యర్థించారు.

## మాటలే.. మూటల్లేవు..

(మొదటి పేజీ తరువాయి)

అనుభవం ఎక్కువైందో లేక తనను నమ్మిన వాళ్ళపై నమ్మకం లేకనో మరి అందరిని కలుపుకుపోవడంలో సీఎం రమేష్ వెనుకబడే ఉన్నారన్నది వాస్తవం. ఇప్పటికే ఆయన వెనుకాల ఉన్న లోకల్ భజన మండలి సభ్యులకు ఏమీ గిట్టుబాటు కాక మాకెటి ఈ బాధ అని తలలు బద్దలు కొట్టుకుంటుంటే వారి వద్దకు వెళ్ళి కుల సంఘం నాయకులు తమ గోడును వెళ్ళబొచ్చుకోవడం చూస్తే డోలు వెళ్లి మద్దెలతో మొరపెట్టుకున్నట్లు ఉందనే వ్యంగ్యాస్త్రాలు వినిపిస్తున్నాయి. కేంద్ర మంత్రులతో ప్రచారం చేయించడం, సినీ ఆర్టిస్టులతో రంగు రంగుల మాయలు చేసి గాల్లో తేలడం కాదు సారూ... కాస్త కళ్ళు తెరిచి నెల వైపు చూస్తే మీకు ఎంత సీన్ ఉందనేది తెలుస్తోందని కూటమి లో గుసగుసలు. సీఎం సార్ ను కలవాలంటే బోలెడు తతంగం ఉంది. ఆయన్ను ఒక సామాన్యుడు కలవాలంటే మాత్రం ఆ గ్రామానికి చెందిన నాయకుడు దగ్గరకి వెళ్లి అక్కడ నుంచి ఆ ఏరియా మండల నాయకుడు దగ్గరి వెళ్లి చెబితే అక్కడ నుంచి జిల్లా నాయకుడు, రాష్ట్ర నాయకుడు వద్దకు తీసుకు వెళ్లి ఇలా అందరూ వరుసగా రికమండ్ చేస్తే అప్పుడు సీఎం సార్ గాని, ఆయన సోదరుడు దర్శనం దొరుకుతుంది. ఎన్నికల్లో గెలవక ముందే ఇలా ఉంటే మరి పొరపాటున గెలిస్తే అనకాపల్లి పార్లమెంట్ ను కుటుంబ సభ్యులకు అప్పజెప్పి ఆయన మాత్రం దేశంలో ఎక్కడెక్కడ తన వ్యాపార లావాదేవీలు అవసరమో అని తిరుగుతారని ప్రచారం అనకాపల్లి జిల్లాలో జోరుగా సాగుతుంది. అందుకే నేమో లోకల్ అభ్యర్థి కాకపోయినా స్థిర నివాసం ఇక్కడ ఏర్పాటు చేసుకోవాలని పలువురు ఆయనకు సలహాలు ఇస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం

## మూడు ముక్కలాట..

(మొదటి పేజీ తరువాయి)

మొదటి ప్రాధాన్యత ఇస్తున్నానని, ఒక్క వారం రోజులు ఓపిక పట్టండి... ఐదేళ్ల కాలం మనదేనని మనసులో ఉన్నది కక్కేసారట. దీంతో జనసేన కేడర్ హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నారట. తెలుగు తమ్ముళ్లను మన బాస్ భలే వాడేసుకుంటున్నారని మురిసిపోతున్నారట. పాపం తెలుగు తమ్ముళ్లు మాత్రం కూటమి మనదే .... అధికారం మనదే. అంటూ మురిసిపోతూ గాల్లో తేలుతుంటే, వారిని చూసి పాపం బకరాలు అంటూ జన సైనికులు నవ్వుకుంటున్నారట. అలాగే కూటమి లో మరో బకరా బిజేపీ. పాపం వీళ్లదీ అదే పరిస్థితి. వీరిని కూడా సుందరపు అసలు పట్టించుకోనే లేదట. అయినప్పటికీ పార్టీ కమిట్ మెంట్ తో సొంత డబ్బులు ఖర్చు చేసుకుని హుందాగా గడిపేస్తున్నారట. ఈ మూడు పార్టీలకు అర్థం కాని విషయం ఏమిటంటే ఖర్మ కాలి గెలిస్తే సుందరపు ఎవరినీ పట్టించుకోరని వైసీపీ కేడర్ జోస్యం చెబుతుంది. బాహాటంగా తెలుగు దేశం కార్యకర్తను ఈడ్చుకుపోయి గదిలో పెట్టి కొట్టినా దేశం నాయకులు ఎందుకు కిమ్మనలేదు ? భవిష్యత్ లో సుందరపు విశ్వరూపం శాంపిల్ చూపించారని వైసీపీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. మొత్తం మీద కన్నబాబు, సుందరపు పోరు కంటే కూటమిలో రాజకీయాలు రంజుగా ఉన్నాయి.

## బడ్డుకొండ కాదు.. అనకొండే..!

(మొదటి పేజీ తరువాయి)

ఉండేది. పార్టీలో వారి ఎదుగుదలను ఓర్వలేని బడ్డుకొండ క్రమేనా పార్టీలో వారి ప్రాధాన్యతను తగ్గిస్తూ రావడమే కాకుండా వీరిని పార్టీలో ఏకాకిని చేస్తూ పావులు కదిపారు. అంతేగాకుండా ప్రజా సమస్యలపై నిత్యం అధికారుల వద్దకు వెళ్ళే వీరిని అడ్డుకుంటూ వీరి పనులు ఏవీ చేయవద్దంటూ అధికారులకు హుకుం జారీ చేశారు. దీంతో ప్రజల పనులు చేయలేక, కార్యకర్తలను కాపాడుకోలేక తీవ్ర వత్తిడి గురై పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ మిన్నకుండిపోయారు. దీంతో క్యాడర్ గత్యంతరం లేని పరిస్థితుల్లో జనసేన, టీడీపీ వైపు ఆకర్షితులై వైకాపాను వీడారు. భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన భూ సేకరణలో బడ్డుకొండ తనదైన శైలిలో చేతివాటం ప్రదర్శిస్తూ పరిహారం నిధులు దారి మళ్ళించారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పరిహారం పంపిణీ వవ్యవహారంలో ఇతనికి సహకరించారన్న ఆరోపణలతో ఓ ఐఏఎస్ అధికారి (జాయింట్ కలెక్టర్)ని 2022లో రాష్ట్ర ప్రభుత్వం సరెండర్ చేసింది. ఇప్పటికీ అతనిపై విచారణ జరుపుతూనే ఉంది. ఇద్దరి చేతి వాటం కారణంగా దాదాపు వంద కోట్ల రూపాయలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో 22ఏ ల్యాండ్ సమస్యలను పరిష్కరించుకునేందుకు అధికారులను సంప్రదిస్తున్న ప్రజలకు వారి నుంచి ఎమ్మెల్యే దర్శనం చేసుకున్నారా.. ముందు అక్కడి నుంచి తమకు ఫోన్ చేయించాలంటూ అధికారుల నుంచి ప్రజలకు సమాధానం వచ్చేది. దీంతో విధిగా ప్రజలు తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఎమ్మెల్యేను కలిసి కోరినంత ముట్టజెప్పిన తరువాతనే ఫైల్‌కు మోక్షం లభించేది. కాగా భూమి మార్కెట్ రేటును బట్టి ఎమ్మెల్యే రేటు నిర్ణయించి మరీ వసూలు చేసే వారన్న ఆరోపణలు లేకపోలేదు. దీంతో పూసపాటిరేగ, డెం కాడ, భోగా పురం మండలా ల రైతులు ఎమ్మెల్యే ప్రవ ర్తనతో విసి గిపోయి పార్టీకి దూరం గా జరి గారన్న వాద నలు విని పిస్తు న్నాయి. నియోజ కవర్గంలోని నాలుగు మండలాల నాయకులు, సర్పంచ్‌లు పరోక్షంగా కూటమి అభ్యర్థిని లోకం మాధవికి మద్దతు ప్రకటిస్తున్నారు. దీంతో పార్టీలో తగిన మద్దతు కరువై ఒంటరి పోరాటం చేయాల్సిన పరిస్థితి బడ్డుకొండకు ఎదురైంది. ఇదిలా ఉండగా దశాబ్దం క్రితం వరకూ సాదా సీదాగా ఉండే బడ్డుకొండ ఈ పదేళ్ళలో వందల కోట్ల రూపాయలను కూడబెట్టడంలో జిల్లా రాజకీయాలను శాసిస్తున్న చిన్న శ్రీను అండదండలే కారణమని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. వీరిద్దరు సమీప బంధువులు కావడంతో బడ్డుకొండ అక్రమాలకు అధికారులు సైతం అడ్డుకట్ట వేయలేకపోయారన్న వాదనలు వినిపిస్తున్నాయి. కాగా తీవ్ర అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్న బడ్డుకొండకు ఈదఫా పార్టీ టికెట్టు ఇచ్చేందుకు మొదట్లో పార్టీ అధిష్టానం నిరాకరించినప్పటికీ చిన్న శ్రీను అధిష్టానంపై వత్తిడి తీసుకువచ్చి టికెట్టు ఖరారు చేయించారన్న వాదనలు ఉన్నాయి. అయితే క్షేత్ర స్థాయిలో పరిస్థితులు బడ్డుకొండకు అనుకూలంగా లేవని, ఫలితంగా ఎన్నికల్లో ఎదురీతప్పదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# విశాఖను ఐటి రాజధానిగా అభివృద్ధి చేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

సర్వనాశనంచేశాడు. విశాఖ పట్నంలో ఒక్క భవనమైనా కట్టారా? రుషికొండకు గుండుకొట్టి ఒక్క వ్యక్తి బతకడానికి 500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నారు. ఆ డబ్బుతో విజయనగరం జిల్లాలో పేదలందరికీ ఇళ్లు నిర్మించే అవకాశం ఉండేది. నిబంధనలు ఉల్లంఘించి రుషికొండలో కట్టిన ప్యాలెస్ కు కేంద్రం 200 కోట్ల పెనాల్టీ కూడా విధించింది. మొత్తం 700 కోట్లు దుర్వినియోగం చేశారు. రాష్ట్రపతి భవనానికి కూడా అంత ఖర్చుపెట్టలేదు. కూల్చడం టిడిపి బ్లడ్ లో లేదు. చంద్రబాబుకు కట్టడమే తెలుసు, కూల్చడం తెలియదు, ఎప్పుడు నిర్మాణాలు చేయాలి, పిల్లల భవిష్యత్ మార్చాలని ఆలోచిస్తారు, బిడ్డల జీవితాలు మార్చాలని ఆలోచించేవ్యక్తి చంద్రబాబు. అధికారంలోకి వచ్చాక ముందు రుషికొండ ప్యాలెస్ లో ఏం ఉందో పరిశీలించి, దేనికి ఉపయోగించాలో నిర్ణయిస్తాం.

ఆగిపోయిన పనులన్నీ ప్రారంభిస్తాం

చంద్రబాబుగారు అసెంబ్లీ సాక్షిగా ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అనే నినాదంతో అమరావతి రాజధాని చట్టం తెచ్చారు. అదే సభలో జగన్ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేదానికి సిద్ధంగా లేను, అమరావతికి మద్దతు తెలుపుతున్నానని చెప్పి, 30వేలఎకరాల్లో రాజధాని కట్టాలన్నారు. రాష్ట్ర భవిష్యత్ కూడా అమరావతి రైతులు ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు ఇచ్చారు. సచివాలయం, అసెంబ్లీ, రోడ్ల నిర్మాణం చేపట్టాం. 2019లో రాష్ట్రప్రజలు ఒక్క అవకాశం మాయలో పడ్డారు. జగన్ అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్రలో ఒక్క పరిశ్రమ గానీ, ఒక్కరికి ఉద్యోగం గానీ వచ్చిందా? ఎక్కడ చూసినా భూకబ్జాలు, దోపిడీలు, ఇసుక, గంజాయి, డ్రగ్స్ మాఫియాలు, హత్యలు, మానభంగాలు. పక్క రాష్ట్రాల పత్రికల్లో ప్రతిరోజూ పెట్టుబడుల వార్తలు వస్తున్నాయి. పాలనసౌలభ్యం కోసం ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలన్నది మా విధానం. అందులో భాగంగానే అనంతపురంలో కియా కార్ల పరిశ్రమ, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, కర్నూలులో రెన్యువబుల్, సిమెంట్, ఉత్తరాంధ్రను ఐటికేంద్రంగా అభివృద్ధి చేయడానికి అడుగులు వేశాం. భోగాపురం విమానాశ్రయం ద్వారా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని భావించి భూసేకరణ కూడా పూర్తిచేశాం. నెలలో మన ప్రభుత్వం వస్తుంది, ఆగిపోయిన పనులన్నీ ప్రారంభిస్తాం. అయిదుకోట్ల ఆంధ్రులు గర్వపడేలా రాజధాని నిర్మిస్తాం, పక్క దేశాల్లో కూడా చెప్పుకునేలా రాజధాని నిర్మాణం చేపడతాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపిస్తాం. అన్నిజిల్లాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తాం. చంద్రబాబు అంటే బ్రాండ్, జగన్ అంటే జైలు, చాలామంది వెయిటింగ్ లో ఉన్నారు. మేం వచ్చాక మొదటివందరోజుల్లో పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. నేను ఐటిమంత్రిగా ఉన్నపుడు విశాఖకు పరిశ్రమలు తెచ్చాను. ఈసారి ఎక్కువ ఉద్యోగాలు కల్పించేవారికి ఇన్సెంటివ్స్ ఇస్తాం. స్థానిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాం.

కుటుంబసభ్యులే వైసిపి నేతలను నమ్మడంలేదు

జగన్ ఒక బిల్డప్ బాబాయి, వెయ్యికోట్ల ప్రజాధనాన్ని ఖర్చుపెట్టి నువ్వే మా నమ్మకం అని బోర్డులు పెట్టారు. కుటుంబసభ్యులే ఆయనను నమ్మడం లేదు, వైసిపి నాయకులకు వారి కుటుంబసభ్యులు నమ్మడం లేదు. హత్యారాజకీయాలు చేసిన అన్నను నమ్మవద్దని చెల్లి సునీత చెప్పింది. జగన్ కు ఓటువేస్తే మా కుటుంబానికి పట్టిన గతే రాష్ట్రానికి అని చిన్నమ్మ సౌభాగ్యమ్మ చెప్పింది, జగనన్న ఊసరవెల్లి అని చెల్లెమ్మ షర్మిల చెప్పింది, వైఎస్ విజయలక్ష్మి కూడా భయపడి అమెరికా వెళ్లిపోయింది. కుటుంబసభ్యులే నమ్మని జగన్ ను ప్రజలు ఎలా నమ్మాలి? అంబటి రాంబాబు నీచుడు, దుర్మార్గుడు అని ఆయన అల్లుడు చెప్పారు, సొంత కొడుకుకే న్యాయం చేయలేదని ముత్యాలనాయుడు కుమారుడు చెప్పాడు. ముద్రగడ గారి కూతురు మీడియా ముందు వైఎస్ జగన్ మా తండ్రిని ట్రాప్ లో పడేశారని, వాడుకుని వదిలేస్తాడని చెప్పింది. దువ్వాడ శ్రీను భార్య తన భర్తకు ఓటువేయద్దని చెప్పింది. జగన్, వైసిపి నాయకులను వారి కుటుంబసభ్యులు నమ్మడం లేదు. 5కోట్ల మంది ప్రజలు ఎలానమ్మాలి?

జగన్ పాలనలో తొలిబాధితులు యువతీయువకులే!

జగన్ కు ఎంటర్ ప్రెన్యూర్ అంటే తెలియదు. ఆయన సిఎం కావడంవల్లే యువత ఉద్యోగాల్లేక ఇబ్బందులు పడుతున్నారు. 2014లో ఎపి విభజన జరిగింది. రాజధాని లేని రాష్ట్రంగా ప్రయాణం ప్రారంభించి, అమరావతిలో సచివాలయం, అసెంబ్లీ నిర్మించాం. రాష్ట్రానికి 15లక్షల కోట్లు పెట్టుబడులు, 35లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు కుదుర్చుకుని, 6లక్షల ఉద్యోగాలిచ్చాం. 2019లో ఒక్క అవకాశం మాయమాటలో పడి మోసపోయాం. జగన్ పాలనలో యువతీ యువకులే మొదటి బాధితులు, అధికారంలోకి వచ్చాక 2.3లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అన్నాడు. ఒక్క ఉద్యోగం ఇచ్చాడా? పిల్లలు కాలేజిల నుంచి బయటకువచ్చే సమయానికి ఉద్యోగాల్లేవు. ప్రతిఏటా కానిస్టేబుల్ పోస్టులు అన్నాడు, ఒక్క పోస్టు లేదు, స్టడీసర్కిల్ రద్దు చేశాడు, ఫీ రీఎంబర్స్ మెంట్ లేదు, నిరుపేద విద్యార్థులకు విదేశీవిద్య కూడా రద్దు చేశాడు జగన్. జగన్ సిఎం అయ్యాక గతంలో తెచ్చిన పరిశ్రమలన్నీ పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. అమర్ రాజా, లులూ, హెచ్ ఎస్ బిసి హైదరాబాద్ వెళ్లిపోయాయి. ఉత్తరాంధ్రకు కోడిగుడ్డు తెచ్చాడు జగన్. ఐటి మంత్రిని కంపెనీలు అడిగితే కోడిగుడ్డు కథలు చెబుతారు, అలాంటి వారు మనకు అవసరమా? నిరుద్యోగ యువతకు హామీ ఇస్తున్నా, తొలిసంతకం మెగా డిఎస్సీపైనే, సింగిల్ జాబ్ క్యాలెండర్ ప్రతిఏటా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తాం, అయిదేళ్లలో పెండింగ్ పోస్టులన్నీ భర్తీ చేస్తాం, ప్రైవేటురంగంలో పెట్టుబడులు, పరిశ్రమలు రప్పించి 20లక్షల ఉద్యోగాలు తెస్తాం, ఉద్యోగం వచ్చేవరకు యువతకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం.

31మంది ఎంపిలను ఇస్తే ఏంచేశారు?

జగన్ ఊరూరా తిరిగి 25 గెలిపిస్తే ఢిల్లీ మెడలు వంచుతానని అన్నాడు. 31మందిని గెలిపిస్తే ఏనాడైనా మన గురించి పోరాడారా? ఆంధ్రులఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టారు. ఒక ఎంపి బాబాయి హత్యకేసులో పోలీసులు వస్తే దొంగచాటుగా హాస్పటల్ లో దాక్కున్నాడు. మరో ఎంపి రీల్స్ వీడియోలు చేస్తాడు, విశాఖ ఎంపి కుటుంబసభ్యులను కిడ్నాప్ కు గురైతే హైదరాబాద్ పారిపోయాడు. వీరందరికంటే విజయసాయి అనే మరో దొంగ విశాఖను దోచేసి ప్యాలెస్ కు డబ్బులెక్కలు చెప్పే పనిలో బిజీగా ఉన్నాడు. 31మంది ఎంపిలు ఉంటే ఢిల్లీని వణికించాలి, స్వప్రయోజనాల కోసం రాష్ట్రప్రయోజనాలను తాకట్టు పెట్టారు, ఏనాడు రాష్ట్రం కోసం పోరాడలేదు.టిడిపికి పార్లమెంటులో టైగర్ ఉన్నాడు, రాష్ట్ర సమస్యలపై రామ్మోహన్ నాయుడు ఉత్తరాంధ్ర గళాన్ని పార్లమెంటులో విన్పించారు. గుంటూరు ఎంపి జయదేవ్ పరిశ్రమలు, పెట్టుబడుల కోసం పార్లమెంటు సాక్షిగా పోరాడారు.

ఆ సొమ్మంతా ఏ పంది కొక్కులు తింటున్నాయో చెప్పండి

బొత్స సత్యనారాయణ ప్రెస్ మీట్ చూశాక వారిలో వణుకు అర్థమైంది. ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ మాఫియాలను ప్రధాని చెబితే అవన్నీ పాతవే అంటున్నాడు. టిడిపి అధికారంలో ఉన్నపుడు ట్రాక్టర్ వెయ్యి ఉన్నఇసుక ఇప్పుడు 7వేలు అమ్ముతున్నారు. ఏ పందికొక్కు ఆ డబ్బు తింటున్నారు, గతంలో 80 ఉన్నక్వార్టర్ ధర 180 అయింది... ఏ పందికొక్కు ప్రజల రక్తాన్ని తాగుతున్నారో చెప్పండి. ప్రజల భూములకు కొట్టేయడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు. మనం కష్టపడి భూములు కొన్నాం. జగన్ పోటోలు ఎందుకు, ఆయనేమైనా కొనిచ్చాడా? మన భూమికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు ఆయన పెట్టుకుని జిరాక్స్ ఇస్తాడంట. భూతగాదా ఉంటే అధికారులే తేలుస్తారట. ఏమరపాటుగా ఉంటే మీ బిడ్డను అంటున్న జగన్ మీ భూములు కొట్టేస్తాడు.

ఆంధ్రులారా మేలుకోండి... ఎన్నాళ్లీ వలసబతకులు?

మేలుకోండి ఆంధ్రులారా, ఎన్నాళ్లు ఉద్యోగాలు, ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్తాం. మనకు పౌరుషం, ఆత్మగౌరం లేదా? మన ఓటుపైనే భవిష్యత్ ఆధారపడి ఉంది. అయిదేళ్లలో చాలా నష్టపోయాం. మళ్లీ రాష్ట్రాన్ని జాబ్ క్యాపిటల్ గా మార్చాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ ప్రభుత్వం అశోక్ గజపతిరాజు గారిని ఎంత ఇబ్బంది పెట్టిందో చూశాం. కేంద్ర, రాష్ట్ర మంత్రిగా ఆయన పనిచేశారు. ఇవ్వడమే తప్ప చేయిచాచి తీసుకునే గుణం ఆయనకు లేదు. అలాంటి కుటుంబంపై జగన్ దాడి చేశారు. ఆయనను సింహాచలం ట్రస్ట్ నుంచి గెంటేశారు. సింహాచలం భూములు కొట్టేయడానికి విజయసాయి, బొత్స ప్రయత్నించారు. రాష్ట్రం మళ్లీ మరోసారి నష్టపోకూడదు. ఇప్పటికే 30ఏళ్లు వెనక్కి పోయింది. విజయనగరం గడ్డపై పసుపుజెండా ఎగురవేయాలి. గతంలో మాదిరి ప్రత్యేక శ్రద్ధ వహించి, విజయనగరం జిల్లాకు పరిశ్రమలు తెస్తాం, యువతకు ఉపాధి కల్పించి వలసలను నివారిస్తాం. జగన్ లా నేను పరదాలు కట్టుకుని తిరగను. జగన్ లా చెట్లకొట్టను. నేను ఏనాడు తప్పుచేయలేదు. దమ్ముధైర్యంగా ప్రజలముందు నిలబడ్డా. మీతరపున పోరాడుతున్నందుకు నిన్న కూడా నాపై, చంద్రబాబుపై కేసులు పెట్టారు. బాంబులకే భయపడని కుటుంబం మాది, జగన్ చిల్లరకేసులకు భయపడతామా? జగన్ నీ టైమ్ అయిపోయింది, ఎపి ప్రజలు నిన్ను తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. పవనన్న మంచి స్లోగన్ ఇచ్చారు, హలో ఎపి, బైబై వైసిపి అని... అదే నినాదంతో ఈనెల 13న వైసిపికి బైబై చెప్పండి.

ఉత్తరాంధ్రకు పట్టిన క్యాన్సర్ గడ్డ బొత్స కుటుంబం

ఉత్తరాంధ్ర దద్దరిల్లింది.... యువగళం యువగర్జనగా మారింది. ఈ సభ చూశాక తాడేపల్లి కొంపలో టివిలు పగడలడం ఖాయం. విజయనగరం రాజులు ఏలిన నేల ఇది, శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయం కొలువైన నేల విజయనగరం. బొత్స కుటుంబం ఉత్తరాంధ్రను క్యాన్సర్ గడ్డలా పట్టారు. 2019లో బొత్స కుటుంబాన్ని గెలిపించారు, ఆ కుటుంబం జిల్లాను కేకు ముక్కలా కోసుకుని తింటున్నారు. బొత్స సత్యనారాయణ, అప్పలనర్సయ్య, చిన్నశ్రీను, బెల్లాన చంద్రశేఖర్ ఏరియాలవారీగా పంచుకున్నారు. ఉత్తరాంధ్రలో వైసిపి వచ్చాక ఒక్క ఉద్యోగం వచ్చిందా, ఒక్క పరిశ్రమ వచ్చిందా, వైసిపి వారు బాగుపడ్డారు, వారి కంపెనీలకు ఆదాయం పెరిగింది, వారికి అధికారమిస్తే అధికారులను అడ్డుపెట్టి భూములు కాజేస్తారు. గత టిడిపి హయాంలో విజయనగరం జిల్లా ఎంతో అభివృద్ధి చెందింది. తోటపల్లి ప్రాజెక్టుకు 774 కోట్లు వెచ్చించాం. ఉత్తరాంధ్ర సుజలస్రవంతి పనులు ప్రారంభిస్తే జగన్ వచ్చాక రద్దుచేశారు. సెంచురియన్ యూనివర్సిటీ, భోగాపురం పోర్టుకు భూసేకరణతో పనులు ప్రారంభించింది చంద్రబాబు. గోస్తనీ, చంపావతి నదినుంచి విజయనగరానికి తాగునీరు తెచ్చాం, ఫ్లైఓవర్లు, బైపాస్ రోడ్లు నిర్మించాం, మహారాజా ఆసుపత్రి 300 పడకలకు విస్తరించాం, పేదలకు పెద్దఎత్తున టిడ్కో ఇళ్లు కట్టించాం. గతంలో మాదిరే ఉత్తరాంధ్రపై ప్రత్యేక శ్రద్ధపెట్టి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

అదితి, అప్పలనాయుడులను గెలిపించండి

అశోక్ గారి గురించి చెప్పాలంటే రోజంతా చెప్పాల్సి ఉంటుంది. నన్ను చిన్నపుడు ఎత్తుకున్నారు, అశోక్ గారినిచూస్తూ పెరిగాను. ఆయన ప్రజాఆదరణ చూశాను. మాజీ కేంద్ర, రాష్ట్రమంత్రిగా గాక సామాన్యుడిలా ప్రజల జీవితాల్లో మార్పు తేవాలని ప్రయత్నించారు. అశోక్ గజపతిగారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అదితి వచ్చారు. బొత్స కుటుంబం ఎంత అవినీతి చేశారో చూశాం, విజయనగరం ఎంత వెనుకబడిందో చూశాం, అదితిని గెలిపించి శాసనసభకు పంపండి. కేంద్రంలో మన తరపున ప్రశ్నించే స్వరం విన్పించే ఎంపి కావాలి. కూటమి బలపర్చిన కలిశెట్టి అప్పలనాయుడును గెలిపించండి. చాలామంది మొదటిసారి ఓటువేయబోతున్నారు. ఓర్పు, సహనంతో సైకిల్ కు ఓటువేసి గెలిపించండి. గుర్తుతో అయోమయాన్ని సృష్టిస్తారు. అప్రమత్తంగా ఉండి రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యువనేత లోకేష్ కోరారు.

## ఉద్యోగులు, పెన్షన్ దారులకు అండగా ఉంటా

విశాఖపట్నం,మే 7ఉద్యోగ కార్మిక సంఘాల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీమతి బొత్స ఝాన్సీ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి కి ఉద్యోగులు అంటే ప్రత్యేకమైన అభిమానం ఉన్నదని వారికి మేలు చేయాలన్న తపన ఆయనలో ఉందని,రానున్న కాలంలో అవి ఆచరణ రూపం దాల్చుతాయని ఆమె పేర్కొన్నారు. విశాఖ నగరంలోని ప్రైవేట్ హోటల్లో మంగళవారం నాడు ప్రభుత్వ పింఛన్ దారుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ సర్వీస్ లో ఉన్నప్పుడు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ సేవలు చేసిన వారి మార్గదర్శకం ఎంతో అవసరమని అటువంటి దిశలో తాను పనిచేస్తానని ఆమె అన్నారు. పెన్షన్ దారులకు ప్రభుత్వం నుంచి రావలసిన ఆర్థిక ప్రయోజనాలను వీలైనంత త్వరగా అందించేలా చూస్తానని ఆమె భరోసా ఇచ్చారు. గతంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు రైల్వే ఉద్యోగులు వారి సమస్యలు, సంక్షేమం గట్టిగా మాట్లాడి సాధించానని అదే అనుభవంతో ఇక్కడి సమస్యలపై కూడా దృష్టి సారిస్తానని అన్నారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలనే ఆశయంతో వికేంద్రీకరణ సిద్ధాంతాలను అమలు చేస్తున్నారని, దాంట్లో భాగంగా విశాఖ పై ప్రత్యేక దృష్టి సారించారని గుర్తు చేశారు. లక్ష కోట్ల రూపాయలతో విజన్ విశాఖను ను అమలు చేసి పరిపాలన రాజధానిగా రూపొందించే బృహత్ కార్యక్రమానికి విశాఖ వాసులతోపాటు ఉత్తరాంధ్ర ప్రజలందరూ తోడ్పాటును అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వపరంగా వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవంతో పరిపాలన రాజధానిగా చేసుకుంటే కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని పెన్షన్ దార్లను ఆమె కోరారు. మంచి చెడులను భేరిజు వేసుకొని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి వల్ల విశాఖకు కలిగే దీర్ఘకాలిక లబ్ధిని దృష్టిలో ఉంచుకుని సానుకూల దృక్పథంతో వైయస్సార్సీపీని బలపరచాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తాను గెలిచిన తర్వాత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారులు చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ ఫెన్షనర్ల సంఘాల నాయకులు నాగేశ్వర్ రెడ్డి, అప్పారావు, వామనరావు, గోపాలకృష్ణ తదితరులు పాల్గొని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి సంఘీభావం ప్రకటించారు

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ద్వారానే విజన్ విశాఖ సాధ్యం

మాధవధార, మే 7, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మళ్ళీ వైసీపీ ప్రభుత్వం వచ్చి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావటం ద్వారా విజన్ విశాఖ సాధ్యపడుతుంది అని వైసీపీ విశాఖ ఏంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. సోమవారం మురళినగర్ లో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన శిష్ఠ కరణ లా ఆత్మీయ సమావేశం లో ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండు కళ్ళు గా భావించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జనరంజక పాలన అందించారు అని అన్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ శిష్ఠ కరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ కె అనుష పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమము లో విశాఖ ఉత్తర నియోజకవర్గం అభ్యర్థి కే కే రాజు మాట్లాడుతూ రాష్ట్రం లో అన్ని వర్గాల ప్రజలు హర్షించే విధంగా మన జగనన్న పరిపాలన పాలన కొనసాగుతుందని అన్నారు.

కరోనా కష్ట కాలంలో కూడా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసి రాష్ట్రంను ప్రగతి పథంలో నడిపిస్తుంటే ప్రతిపక్షాలు అక్కసు తో అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారు అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆలోచన చేసి ఈ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విఎమ్ఆర్డీఏ చైర్మెన్ సనపల చంద్రమౌళి, శిష్ఠ కరణాల కార్పొరేషన్ డైరక్టర్లు ఊటపల్లి రాధ, చంద్ర మౌళి,అఖిల భారత శిష్ఠ కరణము అధ్యక్షులు కె వేంకటేశ్వర బెనర్జీ, రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఎస్ ఎన్ కే మహంతి, ఆరికతోట చంద్ర మౌళి, మహిళా విభాగ అధ్యక్షురాలు డబ్బిరు ప్రశాంతి , సుధాకర్ పట్నాయక్ ఇతర నాయకులు జె ఉమా మహేశ్వరరావు, జె గోపి, కే శంకర్

# పేటలో ఫ్యాన్ జోరు.. సైకిల్ బేజార్..

### - గెలుపు ధీమాతో వైసీపీ...
### - నరసన్నపేట కోట మళ్లీ దాసన్న దే...!!

నరసన్నపేట మే 7( మేజర్ న్యూస్ ):

జిల్లా రాజకీయాలను శాసించే నరసన్నపేట నియోజకవర్గంలో ఈసారి కూడా మళ్లీ ఫ్యాన్ గాలి వీస్తోంది. ప్రజలందరూ మళ్ళీ వైసీపీ వైపు మొగ్గు చూపుతున్నారు. బలంగా వీస్తోన్న ఫ్యాన్ ఎదురు గాలికి... సైకిల్ ముందుకు పోలేక చతికిలపడిపోతుంది. ఎన్నికలకు ముందే చేతులెత్తేస్తోంది. ఏం కోశానా కూడా టిడిపి గెలుపు ధీమా వ్యక్తం చేయలేకపోతుంది. మేం గెలిచేస్తాం అనే ఒక్కనోటి ప్రచారం ద్వారానే ఇన్నాళ్లు నెట్టుకొస్తున్న టిడిపి గ్రౌండ్లో లెవెల్లోకి వెళ్ళేసరికి దిమ్మ తిరిగి బోమ్మ కనబడుతోంది. తాము ఊహించనంతగా ప్రజల్లో టిడిపి మీద సానుభూతి కనిపించడం లేదు. ప్రజల్లో సంక్షేమ పథకాల ఫలాలు స్పష్టం గా కనబడుతోంది. ఇక రెండు పార్టీల ప్రచార తీరు గమనిస్తే... అందులోనూ టిడిపి కంటే వైసీపీ దూకుడు కనిపిస్తుంది. వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రచారంలో ప్రచారంలో ప్రజల్లోను... పార్టీ క్యాడర్ లోను ఫుల్ జోష్ కనిపిస్తుండగా... టిడిపి ప్రచారానికి జనాలే కరవౌతున్నారు. టిడిపి ప్రచారం నిస్తేజంగా... పేలవంగా సాగుతోంది. ప్రజలు నుండి స్పందన మచ్చుకైనా కనిపించడం లేదు. వైసీపీ అభ్యర్థి భార్య, కోడుకులు, కోడళ్ళు నియోజకవర్గాన్ని చుట్టుముట్టేస్తుంటే ... టిడిపి ప్రచారం అసలు జరుగుతుందా...!! అన్న అనుమానం కూడా అందరిలోనూ వ్యక్తమవుతోంది. ఇక పార్టీల వలసలు గూర్చి మాట్లాడుకుంటే... ఏదో పెద్ద నాయకులు వైసీపీ నుండి టిడిపికి వచ్చేసారని మాటే గానీ... వైసీపీ నుండి టిడిపికి వచ్చిన పెద్ద నాయకులు కనీసం వారి సొంత గ్రామ సర్పంచులను కూడా టిడిపి కి తీసుకురాలేని దుస్థితి టిడిపికి ఎదురైంది. వచ్చిన వారి గ్రామాల్లో సోంత టిడిపి పార్టీలో తిరుగుబాటు ఎదురౌతుంది. ఏవిదంగా తీసుకున్నా టిడిపి కి కలిసి రాకపోగా సోంత టిడిపి స్థానిక నాయకులు నుంచి వేరు వేరు కుంపట్ల తలనొప్పి కొత్తగా టిడిపి అభ్యర్థి తయారయ్యింది. ఇక వైసీపీ విషయానికి వస్తే...




నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ప్రతిరోజు ఏదో పంచాయతీ నుండి తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల నుండి కార్యకర్తలు నాయకులు వరుసకట్టి వైసీపీ గూటికి చేరుతున్నారు. ఇప్పటివరకూ కనీసం 5000 వేల మంది కి పైగా టిడిపి , జనసేన పార్టీల నుండి వైసీపీలోకి చేరిన నాయకులు , కార్యకర్తల సంఖ్య చేరింది. ఇది వైసిపి అభ్యర్థి కి కలిసోచ్చే అంశం.. కాగా టిడిపికి మింగుడుపడని ఆంశం. అంతేకాకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి.... సైలెంట్ ఓటింగ్ భారీగా వైసీపీకి లాభం చేకూర్చే విషయం. రెండు రోజులుగా జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో కూడా ఫ్యాన్ హవా స్పష్టంగా కనబడుతుంది..!! నరసన్నపేట నియోజకవర్గంలో సమీకరణాలు అన్ని వైసీపీకే మొగ్గుచూపుతున్నాయి. మళ్లీ ఫ్యాన్ గాలి బలంగా వీచే అవకాశం స్పష్టంగా కనబడుతుంది. ఇంతవరకు ధమాబుష్ నోటి ప్రచారంతో నెట్టుకొస్తున్న టిడిపికి ఎన్నికలు దగ్గర పడుతున్న కొలది వాస్తవ పరిస్థితులు చూసినాక టిడిపి అభ్యర్థిలో సైతం ఓటమి భయం కనబడుతుంది. నరసన్నపేట నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి గెలుపు దేమాతో ముందుకు దూసుకుపోతుండగా.. టిడిపి అభ్యర్థికి ఓటమి భయం వెంటాడుతుంది. మరోసారి నరసన్నపేట కోటపై వైసీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణ దాస్ వైసీపీ జెండా పాతే అవకాశాలు మెండుగా కనబడుతున్నాయి. టిడిపి అభ్యర్థి గెలుపు కోసం ఆపసోపాలు పడుతుండగా.. వైసీపీ అభ్యర్థి మెజార్టీ లక్ష్యంగా ముందుకు అడుగులు వేస్తున్నారు. పేట ప్రజలు ఎవరికి పట్టం కడతారో చూడాలి మరి...

### డీలా పడుతున్న టిడిపి , చేరికల తో జోరు మీదున్న వైసిపి..

పాతపట్నం మేజర్ న్యూస్: మే 7:పాతపట్నం మండలం లోని సీతారాంపల్లి గ్రామానికి చెందిన బొంగు అప్పారావు తో సహా మొత్తం 60 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి మీరబిల్లి శ్యాంసుందర్రావు ఆధ్వర్యంలో వైసిపి క్యాంపు కార్యాలయం లో రెడ్డి శాంతి సమక్షంలో వైఎస్ఆర్సీపీలో చేరారు.ఈ సందర్భంగా వీరికి రెడ్డి శాంతి వైఎస్ఆర్సీపీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పాతపట్నం మండల వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు

## హెూం ఓటింగ్ ప్రక్రియ పక్కాగా చేపట్టాలి

విశాఖపట్నం, మే 07 : విశాఖపట్నం తూర్పు నియోజకవర్గంలో నేటి నుంచి జరగనున్న హెూం ఓటింగ్ ప్రక్రియను పక్కాగా చేపట్టాలని విశాఖపట్నం తూర్పు శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ సంబంధిత ఎన్నికల అధికారులను ఆదేశించారు. హెూం ఓటింగుపై నోడల్ అధికారులు, హెూం ఓటింగ్ బృందాలు, సెక్టార్ అధికారులు, వివిధ రాజకీయ పక్షాలతో మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జెసీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూం ఓటింగు ప్రక్రియపై అధికారులు పూర్తిస్థాయి అవగాహనతో పక్కాగా చేపట్టాలని అన్నారు. విధుల్లో హెూం ఓటింగ్ బృందాలు అనుసరించాల్సిన విదివిధానాలు, మార్గదర్శకాలపై దిశా నిర్ధేశం చేశారు.ఈ ఓటింగులో వయోవృద్ధులు ( 85 సంవత్సరాలు పైబడినవారు ), దివ్యాంగులు ఇంటి వద్దే ఓటు వేయనున్నందున సహనంతో విధులను నిర్వహించాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బృందాలు సమిష్టిగా కృషిచేయాలన్నారు. హెూమ్ ఓటింగ్‌కు ఒక బాక్సు తీసుకువెళతారని, ఆ సమయంలో పోటీలో ఉన్న అభ్యర్థుల తరపున ఏజెంట్లు ఉండేందుకు అవకాశం కూడా కల్పించినట్లు ఆయన వివరించారు. మంగళ, బుధవారాల్లో ఈ హెూమ్ ఓటింగ్ జరుగుతుందని, అందుబాటులో లేని వృద్ధులు, దివ్యాంగులు కోసం తొమ్మిదో తేదీన మరో అవకాశం కల్పిస్తామని తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు, హెూం ఓటింగ్ బృందాలు, సెక్టార్ అధికారులు, వివిధ రాజకీయ పక్షాలు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 30 వార్డ్ కుమ్మరి వీధిలో జరిగిన సమావేశంలో వంశీకృష్ణ శ్రీనివాస్



30వ వార్డు కుమ్మరి వీధిలో డొక్కర మౌనిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డులో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తానని, రాబోవు రోజులలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేటట్లు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సేవే ధ్యేయంగా రాజకీయాలలో వున్నానని, నేను ఎటువంటి అవినీతి చేయనని ప్రజలకు తెలిపారు. గాజు గ్లాస్ గుర్తుపై తనకు, సైకిల్ గుర్తుపై ఎంపి అభ్యర్థి శ్రీ భరత్ గారికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీమతి శేషు లత గారు, స్థానిక వార్డు టిడిపి అధ్యక్షులు రమణగారు, టిడిపి , బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## రిషితశ్రీకు సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ కానుక



భీమునిపట్నం, మే 07, మేజర్ న్యూస్ : పదవ తరగతి పరీక్షలు ఫలితాల్లో 600 మార్కులకు 595 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నాలుగు ర్యాంక్ సాధించిన మైలపల్లి రిషిత శ్రీ ని ప్రోత్సహిస్తూ స్థానిక సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ తరపున 25 వేలు రూపాయలు బహుమతిగా వాకర్స్ అధ్యక్షులు కోట మల్లికార్జున్ రావు చేతుల మీదుగా అందజేశారు. భీమిలికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్, వాకర్స్ మెంబర్ మైలపల్లి లక్ష్మణరావు కుమార్తె మైలపల్లి రిషిత శ్రీ. భవిష్యత్తులో మరింత చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని తన కుటుంబానికి, చదువుకున్న విద్యాసంస్థలకు, భీమిలికి మంచి పేరు తేవాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అధ్యక్షులు కోట మల్లికార్జున రావు, కార్యదర్శి అవనాపు అప్పలనాయుడు, కోశాధికారి బొండా బాలాజీ, వాకర్స్ సభ్యులు కోట పద్మరాణి, ఎస్. ఆనంద రావు, ఎమ్. వి. పార్వతీశ%శీ%, కట్టమూరి జగదీష్, వి. సుందర రావు, ఎస్. సూర్యనారాయణ, చురకల రమణ, టి.భీమారావు, బాల మాస్టర్, సత్యం, మరియా దాస్, ఎమ్. జి. గుప్తా, డి. అప్పలనాయుడు, బాబ్జి, సాంబ, పి. సింహాద్రి, ఎల్. గణపతి రావు, పి. నర్సింగ రావు, మరియు ఫాబ్ సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయం మిగిలిన పనులు త్వరగా పూర్తి కావాలి



అచ్యుతాపురం మే 7 మేజర్ న్యూస్:.రాంబిల్లి మండలం, కొత్తపేట శివారు రెల్లివీధిలో "సమరసతా సేవా ఫౌండేషన్"ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి సహకారంతో నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయం పనులు అనుకున్న విదంగా జరగటం లేదని యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు. గతంలో టిటిడి సహకారంతో "సమరసతా సేవా ఫౌండేషన్" ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ సి,ఎస్ టి మరియు మత్స్యకార గ్రామాలలో 502 దేవాలయాలు నిర్మించటం జరిగినదని , అలాగే ఇప్పుడు 320 దేవాలయాలు నిర్మించటం జరుగుతుం దన్నారు. చాలా దేవాలయాలు పనులు పూర్తి చేసుకున్నారని,మీరు పెండింగులో ఉన్నపనులు కమిటివారు ఎంత తొందరగా చేసి బిల్లులను అప్పజెప్పితే అంత తొందరగా నిధులు మంజూరు.కావటం జరుగుతుందని, ఈ గుడి కేంద్రంగా బాలవికాస కేంద్రం మంజూరు అవుతుందని మాతాజీని ఎంపిక చేసుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో మండలం కన్వీనర్లు సూరాడ నూకరాజు చింతకాయల గగన్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు కసింకోట దేవుడు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అల్లూరి వర్ధంతి



దుంబ్రిగుడ మే 7మేజర్ న్యూస్:- బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు శత వర్ధంతిని మండలంలో స్థానిక అల్లూరి యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అల్లూరి విగ్రహానికి పూలదండలు వేసి నివాళు లు అర్పించారు అనంతరం ఆ సంఘం మండల అధ్యక్షుడు కే సూర్యప్రకాష్ మాట్లాడుతూ అల్లూరి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ప్రతి ఒక్క యువత తప్పకుండా ఓటు వేసి ప్రజల కోసం పనిచేస్తున్న వారికి గెలిపించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నవసూర్య, కె ప్రవీణ్, సురేంద్ర ,అల్లూరి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో భారీ వర్షం

దుంబ్రిగుడ మే 7 మేజర్ న్యూస్:- మండలంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి సుమారు ఎనిమిది గంటల వరకు పిడుగుల శబ్దాలతో కూడిన భారీ వర్షం కురిసింది. ఆ తర్వాత రోజంతా చినుకులతో పాటు మోస్తరు వర్షం కురిసింది.సూర్య బానుడి ప్రతాపానికి ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న మండల గిరిజనులకు ఈ భారీ వర్షం కొంత ఉపశమనం కలిగించింది. ఈ వర్షంతో వాతావరణం చల్లబడటంతో మండల వాసులు సేద తీరారు.

## పోలీస్ స్టేషన్ వద్ద పట్టుబడ్డ అక్రమ మద్యం తో ఫ్లైయింగ్ స్క్వాడ అధికారులు



చోడవరం ,మే 7 ,మేజర్ న్యూస్- మండలంలోని నరసాపురం గ్రామ రెవెన్యూ పరిధి దుద్దుపాలెం బస్టాప్ సమీపంలోని ఇటుక బట్టి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 120 కేసుల భారీ మద్యాన్ని ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు పట్టుకున్నారు. విధులలో భాగంగా సోమవారం రాత్రి రాయపురాజుపేట వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ టీం 4 అధికారి సత్యం నాయుడు ఏ.ఎస్. ఐ, పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా భారీగా మద్యం ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం అందడంతో ఇటుక బట్టి వద్ద గల పాకలో తనిఖీలు చేశామన్నారు. 120 కేసుల మద్యం, విడిగా గోనె సంచిలో మరొక 73 బాటిల్స్ మొత్తం 5833 అక్రమ మద్యం సీసాలు పట్టుబడినట్లు తెలిపారు. స్థానిక సీఐ. ఎస్ఐలకు సమాచారం అందించడంతో వెంటనే వారు చేరుకొని. పట్టుబడిన మద్యం పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేసి, దర్యాప్తు ముమ్మరం చేశారు. కాగా పట్టుబడ్డ మద్యం సీసాలపై గోవా రాష్ట్రానికి చెందిన రాయల్ క్వీన్ విస్కీ లేబులు ఉంది. ఇటుక బట్టి నిర్వాహకుడు ఐదేళ్ల క్రితం స్థానిక వైసిపి నాయకుని వద్ద భూమిని లీజుకు తీసుకొని ఇటుక బట్టి నిర్వహిస్తున్నాడు. పట్టుబడ్డ మద్యం సీసాలతో తనకేమి సంబంధం లేదని పోలీసులకు చెప్పడంతో, ప్రస్తుతం కేసు ఎవరిపైన నమోదు చేయకుండా పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

# అది ఏయూ సెనెట్ హాలు కాదు, వైసీపీ కార్యాలయం

**వందల సంఖ్యలో తాత్కాలిక ఉద్యోగులు నియామకం**

**వైసీపీ సర్వే లకు ఏ యూ విద్యార్థులు, తాత్కాలిక ఉద్యోగులు**

**చర్చ్ లలో వైసీపీ పార్టీ ప్రచారం చేస్తున్న రిజిస్ట్రార్ స్టీఫెన్**

**ఫైనాన్స్ ఆఫీసర్ వనజారాణి ని ఎందుకు సాగనంపారు**

**జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్**



విశాఖపట్నం,మే 7, మేజర్‌న్యూస్:ఆంధ్రా విశ్వవిద్యాలయం అధికార వైసీపీ కార్యాలయంగా మారిపోయింది. వైస్ ఛాన్సలర్ పీ వీ జీ డీ ప్రసాద రెడ్డి, నిబంధనలకు విరుద్ధంగా నియమితులైన రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్ లు విశ్వవిద్యాలయాన్ని వైసీపీ సేవలలో తరింపజేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వందలాది మంది తాత్కాలిక ఉద్యోగులు ,ప్రొఫెసర్ అఫ్ ప్రాక్టీస్ లను నియమించి వారితో వైసీపీ ఎన్నికల పనులు చేయిస్తున్నారు. రిజిస్ట్రార్ స్టీఫెన్ అయిన ఏకంగా చర్చిలలో వైసీపికి ఓటు వేయాల్సిందిగా బహిరంగంగా ప్రచారం చేసేస్తున్నారు.ఎన్నికలు సజావుగా సాగాలంటే వీరిద్దరిని తప్పించాలి. ఎన్నికల కమీషన్ తక్షణమే జోక్యం చేసుకొని వీ సీ, రిజిస్ట్రార్ లపై చర్యలు తీసుకొని బాధ్యతల నుంచి తప్పించాలని కోరుతున్నాం.తూర్పు అభ్యర్థి ఎం వీ వీ కి కోట్లలో మేలు విశాఖ తూర్పు నుంచి వైసీపీ ఎం ఎల్ ఏ గా పోటీ చేస్తున్న ఎం వీ వీ సత్యనారాయణ సిరిపురంలో నిర్మిస్తున్న ఎంవీవీ పీక్ బహుళ్ అంతస్తుల భవన నిర్మాణం వ్యర్థాలకు వీసీ, రిజిస్ట్రార్ లు ఏ యూ ని డంపింగ్ యార్డ్ గా మార్చారు. వేలాది లారీల క్యారీ వేస్ట్ ను, వ్యర్థాలను నిబంధనలకు విరుద్ధంగా ఏ యూ లో డంప్ చేయించి పదుల కోట్లలో ఎంవీవీకి లబ్ధి చేకూర్చిపెట్టారు.ప్రభుత్వం నుంచి సంబంధిత మైనింగ్ శాఖ నుంచి అనుమతులు లేకుండా ఆ అక్రమం సాగిపోతోంది.విచిత్రంగా ఉచితంగా జరిగిన ఈ డంపింగ్ కు కేంద్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాల అభివృద్ధికి కేటాయించే ' రూసా' నిధులను దుర్వినియోగం చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఎం వీ వీ నుంచి డంపింగ్ కు సొమ్ము చేసుకొంటూనే ,రూసా నిధులను ఇందుకోసం ఖర్చుచేశామని క్లైయిం చేయనున్నారని తెలిసింది. తక్షణమే దీనిపైవిచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని డిమాండు చేస్తున్నాం.

సీ ఐ డీ చీఫ్ సంజయ్ కు ప్రత్యేక పరీక్ష, వెంటనే పాస్

వైసీపీ ప్రభుత్వంలో సీ ఐ డీ చీఫ్ గా పనిచేస్తున్న వివాదాస్పద అధికారి సంజయ్ కోసం ఏ యూ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ పై వత్తిడి తీసుకువచ్చి, డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్ ను పక్కన పెట్టి హడావుడిగా ఉదయం పరీక్ష పెట్టి సాయంత్రానికి పాస్ చేయడం వీ సీ, రిజిస్ట్రార్ లు చేస్తున్న అరాచకాలకు ప్రత్యక్ష ఉదాహరణ. సీఎం కార్యాయలంలో తమ పదవులు, పైరవీల కోసం సాయం చేసిన సీ ఐ డీ సంజయ్ ఇంజనీరింగ్ పీ జీ లో కొన్ని సబ్జెక్టులు వుండిపోయారు. అధికారం మన చేతులోనే వుందన్న అహంకారంతో ఒక్క రోజులో పేపర్ తయారు చేసి ఆయన ఒక్కడితో అప్పటికప్పుడే రాయించి పాస్ అయినట్లు ప్రకటించి సర్టిఫికేట్ కూడా ఆఘమేఘాల మీద అందజేశారు.అసలు ఆ చూచిరాత పరీక్ష కూడా సంజయ్ రాయలేదని, పరీక్ష పత్రాన్ని చేతిరాత నిపుణలుకు పంపివెరిఫై చేయించాలనే డిమాండు కూడా వచ్చిందంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు.

వెల్ఫేర్ ఇంజనీరింగ్ కళాశాల ఎవరిదీ?

అంతంత మాత్రంగా నడుస్తున్న వైసీపీ నేత మళ్ల విజయప్రసాద్ కు చెందిన వెల్ఫేర్ ఇంజనీరింగ్ కళాశాల ఏ యూ లో భాగమన్నట్లుగా వీ సీ , రిజిస్ట్రార్ లు వ్యవహరిస్తున్నారు. అందులోపనిచేసే పలువురికి ఏ యూ లో అవకాశాలు కల్పించారు. వీరిద్దరికీ వెల్ఫేర్ కళాశాలలో వాటాలు వున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏ యూ కంటే వెల్ఫేర్ కళాశాల పాలనా వ్యవహారాలకే వీరు అధిక ప్రాధాన్యత ఇవ్వడం పై విచారణ జరపాలని, వాటాలను వెల్లడించాలని డిమాండు చేస్తున్నాం.

శ్యామల రాజ్ ఎవరు? విజయసాయి పీ ఏ కి ఉద్యోగమా?

అమరావతిలో తమ అవినీతి అక్రమాలను పర్యవేక్షిస్తూ తమను కాపాడేందుకు శ్యామలరాజ్ అనే వ్యక్తిని వీసీ, రిజిస్ట్రార్ లు ఇటీవల రూ.75 వేల రూపాయల నెల జీతానికి సలహాదారుగా నియమించినట్లు తెలిసింది. అలాగే,ఎంపీ విజయసాయి రెడ్డి కార్యాయలంలో పనిచేసిన రెడ్డిని కూడా నియమించారు. కేవలం పార్టీ పనులు, పైరవీల కోసమే వీరిని నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా నియమించారు.

తక్షణమే తప్పించాలి.

వీసీ ప్రసాద రెడ్డి, రిజిస్ట్రార్ స్టీఫెన్ లను ఆ పదవుల నుంచి తక్షణమే తప్పించి వారి అక్రమాలపై విచారణ జరపాలని డిమాండు చేస్తున్నాం. ఈ మేరకు ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేస్తున్నాం. ఏ యూ ను వైసీపీ కార్యాలయంగా మార్చిన వీరిని, పూర్తిగా పార్టీ పనిచేస్తున్న వీరి అనుచరులను ఎన్నికల విధు ల నుంచి పూర్తిగా తప్పించాలని డిమాండు చేస్తున్నాం.

# కూటమిలో కుంపటి

జి.మాడుగుల,మే 07, మేజర్ న్యూస్:పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కూటమిలో కుంపటి రాజుకుంది. నేటి వైసిపి ప్రభుత్వాన్ని ఓడించాలని ఏకైక ఎజెండాతో ఏర్పడ్డ కూటమి జనసేన, బిజెపి, టిడిపి నాయకుల మధ్య సమన్వయం కుదరడం లేదు. పాడేరు అసెంబ్లీ టికెట్ ముందుగా బిజెపికి ఇస్తున్నట్టు అనధికారిక ప్రకటనలు వెలువడినప్పటికీ అనూహ్యంగా టిడిపి నుండి పాడేరులో పోటీ చేయించడానికి నిర్ణయం తీసుకుంది. దీంట్లో భాగంగా కిల్లోడు రమేష్ నాయుడు ను పాడేరు అసెంబ్లీ లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా తొలుత తెలుగుదేశం పార్టీ ప్రకటించినప్పటికీ అనూహ్య పరిణామాలు మధ్య రమేష్ నాయుడును కాదని, మాజీ ఎం ఎల్ ఏ గిడ్డి ఈశ్వరి కు టికెట్ కేటాయించి బరిలో నిలిపారు. అప్పటికే తాను స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడానికి సిద్ధమైన ఈశ్వరి జి మాడుగుల మండలంలో ఒక ప్రత్యేక కార్యాలయం సైతం ప్రారంభించింది. అప్పటికే తెలుగుదేశం పార్టీ సైతం మరో కార్యాలయాన్ని మండల కేంద్రంలో నిర్వహిస్తూ ఉంది.

అయితే కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఈశ్వరి అనుచరగణం కూటమి లో భాగంగా ఉన్న బిజెపి జనసేన పార్టీ కార్యకర్తలను సమన్వయపరచుకోవడంలో విఫలం చెందుతుందని అభిప్రాయం వెలబడుతుంది. ఇది ఇలా ఉండగా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ మండలంలో వేర్వేరు చోట్ల రెండు కార్యాలయాలు నిర్వహిస్తుండగా బిజెపి జనసేన పార్టీలు తమలో కార్యాలయాలను ఎన్నికల నేపథ్యంలో నిర్వహించడం కార్యకర్తలకు మింగుడు పడటం లేదు. జనసేన బిజెపి లకు ప్రత్యేక కార్యాలయాలు ఉండాల్సి ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీ రెండు కార్యాలయాలు నిర్వహించడం స్థానిక కార్యకర్తల మధ్య సమయం లోపిస్తుందా అనే అంశం స్థానికంగా చర్చాంశనీయంగా మారింది. ఏది ఏమైనాప్పటికీ మండలంలో కూటమి అభ్యర్థుల మధ్య సమన్వయం కుదరటం లేదనే బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే అభ్యర్థి ఈశ్వర్ కు మండలంలో మంచి స్థానం ఉన్నప్పటికీ ఎన్నికల నేపథ్యంలో కూటమి తరుపున సమన్వయపరచుకుంటూ ముందుకు వెళ్లాల్సిన మండల నాయకత్వం వైఫల్యంతో ఆమె ఎన్నికలకు తీవ్ర ప్రభవం పడేలా ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

## ఈ వి ఎంల పంపిణీకి ఏర్పాట్లు వేగవంతం చేయండి

**రిటర్నింగ్ అధికారి, ఐటిడే ఏ పి. ఓ వి. అభిషేక్**



పాడేరు,మే 7,మేజర్ న్యూస్:ఈ 9 ఎంల పంపిణీకి అవసరమైన ఏర్పాట్లను చురుగ్గా చేయాలని అరకు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ ఆదేశించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాలను సందర్శించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వి ఎంల పంపిణీ, రిసెప్షన్ సెంటర్ ఏర్పాట్లులను పేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితలకనుగుణంగా వాటర్ప్రూఫ్ టెంట్లు వేయాలని చెప్పారు. మరుగుదొడ్ల మరమ్మతులు చేపట్టి, నీటి సదుపాయం కల్పించాలని స్పష్టం చేసారు. ఓట్ల లెక్కింపుకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యుత్తు లైట్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. బోర్ల నిర్మాణం వేగంగా పూర్తి చేసి వినియోగం లోకి తీసుకుని రావాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షే మ శాఖ ఇ ఇ, డి. వి. ఆర్. ఎం. రాజు, డి. ఇ ఇ. అనుదీప్, తాహశీల్దార్ సోమేశ్వరరావు పాల్గొన్నారు.

## పాండ్రంగి గ్రామంలో ఘనంగా అల్లూరి వందవ వర్ధంతి వేడుకలు

పద్మనాభం,మే7,మేజర్ న్యూస్: మండలంలో పాండ్రంగి గ్రామంలో విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు వందవ వర్ధంతి వేడుకలను భీమిలి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆర్.ఎస్.డి.పి.అప్పలనర్సింహరాజు ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న అల్లూరి విగ్రహానికి ,అల్లూరి జనన గృహంలో ఉన్న అల్లూరి తల్లి సూర్యనారాయణమ్మ విగ్రహానికి అప్పలనర్సింహరాజుతో పాటు బి.జె.పి.నాయకుడు మహంతి శ్రీను, గ్రామ నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అయితే త్వరలో ఏర్పడనున్న టీడీపీ ప్రభుత్వం గ్రామంలో అసంపూర్తిగా ఉన్న అల్లూరి మ్యూజియంను పూర్తి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమంలో కె కె రాజు



అక్కయ్యపాలెం మే 7, మేజర్‌న్యూస్: స్వతంత్ర సంగ్రామంలో విప్లవ జ్యోతిని రగిలించిన విప్లవకారుడు శ్రీ అల్లూరి సీతారామరాజు 100 వ వర్ధంతి సందర్భంగా రాజ్యసభ సభ్యులు శ్రీ గొల్ల బాబురావు , విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు సీతమ్మధారలో గల అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ మేరకు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కె కె రాజు గారు మాట్లాడుతూ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అని, అతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమని అన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరి అని అన్నారు.ఈ కార్యక్రమంలో. ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు శ్రీ చొక్కాకుల వెంకట్రావు , వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు, మరియు క్షత్రియ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో పూర్తి సౌకర్యాలు కల్పించాలి

**-జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి**



అనకాపల్లి, మే 7. సూర్య ప్రతినిధి : జిల్లాలో వున్న పోలింగ్ కేంద్రాలలో పూర్తి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టరు జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి జిల్లా అధికారులు, నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై మంగళవారం కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన కుర్చీలు, బల్లలు, విద్యుత్తు, తాగునీరు, ర్యాంపు, వీల్ ఛైర్, మరుగుదొడ్డి, పిడబ్ల్యు ఓటర్లకు సహయకుడు విధిగా వుండాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు జనరేటరును, నీడకు టెంటు ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. అదే విధంగా పోలింగ్ సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన వసతి, టీ, అల్పాహారం, భోజన సదుపాయాలు కల్పించాలన్నారు. పోలింగ్ ముందురోజు, పోలింగ్ రోజు, పోలింగ్ పూర్తయిన తరువాత సిబ్బంది తిరిగి వెళ్లే వరకు వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. బి.ఎల్.వో,అంగన్ వాడి, మధ్యాహ్న భోజన నిర్వాహకుల ద్వారా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఇతరుల జోక్యం వుండరాదని గుర్తించాలన్నారు. ఏర్పాట్లకు ముందుగా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలన్నారు. వీటికి అవసరమైన ఖర్చు ఎన్నికల నిధుల నుండి ఖర్చు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో తగిన భద్రతతో పాటు అగ్నిమాపక పరికరాలు కుడా సిద్ధంగా వుండాలన్నారు. జిల్లాలో వన్న 340 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, పట్టిష్టమైన బందోబస్తు ఏర్పటు వుండేలా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, నోడల్ అధికారులు ఎస్.డి.సి.లు సుబ్బలక్ష్మి, కె.రమామణి,జిఎస్ డబ్ల్యుఎస్ అధికారి మంజులవాణి, డి.ఎమ్.అండ్.హెచ్.వో డాక్టర్ ఎ.హేమంత్, సిపివో జి.రామారావు, డిఆర్డిఏ పిడి శచీదేవి, డిఎస్ఓ కెవిఎల్ఎన్ మూర్తి, ఎపిఎమ్ఐపి డిడి జి.వి.లక్ష్మి, డిపివో ఆర్. శిరీషారాణి, స్త్రీశిశు సంక్షేమశాఖ పిడి అనంతలక్ష్మి,మత్స్యశాఖ డిడి పి.ప్రసాద్, పశుసంవర్ధక శాఖ జె.డి. బి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటుకు నేడే ఆఖరు

**-జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి**

అనకాపల్లి, మే 7, సూర్య ప్రతినిధి: పోస్టల్ బ్యాలట్ వినియోగించుకునేందుకు 8వ తేదీ బుధవారం ఆఖరు రోజని, ఇప్పటి వరకు బ్యాలట్ ఓటు వేయని ఎన్నికల అధికారులు, సిబ్బంది తప్పక వినియోగించుకోవాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి పిలుపు నిచ్చారు. జిల్లాలో ఆయా అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రాల్లో వారికి ఈ సౌకర్యం అందుబాటులో వుంటుందని చెప్పారు.

# కళింగ కోమటి ఆత్మీయ కలయిక

అక్కయ్యపాలెం, మే 7 మేజర్ న్యూస్:ముఖ్యఅతిథిగా హాజరైన కె కె రాజు మద్రిపాలెం ఉడా కాలనీలో గల ఉడా కళ్యాణ మండపం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి కళింగ వైశ్య సేవ సంగం మద్రిపాలెం, తాళాసు సాయిమోహన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు హాజరయ్యారు ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడమే కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు అన్ని పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని అన్నారు.కావున ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 53వార్డ్ కార్పోరేటర్ బర్కత్ అలీ ,గుజ్జు వెంకటరెడ్డి,అమర్ రెడ్డి,సంఘ అధ్యక్షులు లాడి సత్యం , వారణాసి వెంకటరమణ ,జామి శశి ,విశాఖ యువజన చైతన్య సేవా సంఘం సెక్రటరీ బోగి ప్రవీణ్ కుమార్, పొట్నూరు సతీష్, వారణాసి రమేష్, బోయిన భగవాన్, సుమారు 150మందితో ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కేజిహెచ్ ట్రైబల్ సెల్ ఆకస్మిక తనిఖీ




పాడేరు, మే 07,మేజర్ న్యూస్:జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా మంగళవారం విశాఖపట్నం కేజిహెచ్ లోని ట్రైబల్ సెల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ట్రైబల్ సెల్ నిర్వహిస్తున్న ఇన్ పేషెంట్ అవుట్ పేషెంట్ రిజిష్టర్లను డెత్ రిజిష్టరును, బ్లడ్ బ్యాంకు, మందుల పంపిణీ రిజిష్టర్లను పరిశీలించారు. అనంతరం డాక్టర్లు సిబ్బందితో మాట్లాడుతూ ముందుగా క్యాజువాలిటి, ఐసియు, ఒబిజి, జనరల్ మరియు పిల్లల వార్డులలో పర్యటించాలని, వారికి అందుతున్న వైద్య సేవలను పరిశీలించారని ఆదేశించారు. అదేవిధంగా రోగి పరిస్థితిని వారితో వచ్చిన బంధువులకు వివరించాలని సూచించారు. రోగి డిశ్చార్జి సందర్భంలో, మరణం సందర్భంలో అవసరమైన చికిత్స, చర్యలకు డాక్టర్లు వెంటనే స్పందించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో డా.రవీంద్ర, డా. సంపత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జెన్ జెడ్ ను ప్రోత్సహిస్తూ టాటా ఏఐఏ**

## 'ఓట్ కర్నే కో తైయార్' ప్రచారం ప్రారంభం

విశాఖపట్నం: భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థ టాటా ఏఐఏ , ఇటీవల ఓట్ కర్నే కో తైయార్ పేరుతో ఒక వినూత్న సోషల్ మీడియా ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం యువ భారతీయులను, ముఖ్యంగా మొదటిసారి ఓటర్లు, వెంటనే ఓటు వేయడానికి తమను తాము నమోదు చేసుకోమని ప్రోత్సహించటం తో పాటుగా ఎన్నికల రోజున తమ సంబంధిత ప్రదేశంలో ముందుకు సాగి ఓటు వేయమని కోరుతుంది. పర్యావరణ అనుకూలత, రహదారి భద్రత మరియు సైబర్ అవగాహన వంటి విషయాల పట్ల అధిక ఆసక్తిని జెన్ జెడ్ ప్రదర్శిస్తున్న సమయంలో, దేశ భవిష్యత్తును రూపొందించడంలో వారు పోషించే కీలక పాత్రను టాటా ఏఐఏ గుర్తిస్తుంది.ఓట్ కర్నే కో తైయార్ ప్రచారం ఆన్‌లైన్ కంటెంట్ పట్ల ఆసక్తిగల వినియోగదారులు మరియు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో యాక్టివ్‌గా ఉన్న డిజిటల్ అవగాహన ఉన్న యువతను ప్రభావితం చేస్తుంది. ఇంటర్నెట్ మరియు సోషల్ మీడియాను తరచుగా 90 శాతం పైగా యువత ఉపయోగిస్తున్నారని గుర్తించి, టాటా ఏఐఏ ఈ డిజిటల్ ప్రచారం ను ఓటు నమోదుతో ప్రారంభించి పౌర భాగస్వామ్య సంస్కృతిని పెంపొందించడానికి ప్రయత్నిస్తుంది. ఓట్ కర్నే కో తైయార్ అనే హ్యాష్‌ట్యాగ్‌ని ఉపయోగించడం ద్వారా, టాటా ఏఐఏ విస్తృతమైన సంభాషణను కలిగించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## ప్రజల భూములను లాక్కునేందుకే
# ల్యాండ్ టైటిలింగ్ చట్టం ముఖ్య ఉద్దేశం

### తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని నాయకులతో కలిసి అందజేసిన నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ బంగారు రాజు



**పూసపాటిరేగ, మే 7, మేజర్‌న్యూస్:** ప్రజలకు చెందిన భూములను లాక్కొని ఆ భూములపై వారికి ఎటువంటి హక్కు లేకుండా చేసేందుకే ల్యాండ్ టైటిలింగ్ చట్టం ముఖ్య ఉద్దేశమని నెల్లిమర్ల నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు వైకాపా ప్రభుత్వ తీరును తప్పు పట్టారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం లోపాలపై పార్టీ నాయకులతో కలిసి పూసపాటిరేగ తాసిల్దార్ కార్యాలయంలో ఉన్న జూనియర్ సహాయకరాలు ఇందుమతికి వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా తెదేపా ఇన్చార్జ్ బంగారు రాజు మాట్లాడుతూ దేశంలో భాజపా పాలిత రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రం కూడా ఈ ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని అమలు చేయలేదని, అటువంటిలో సుగులమయంగా ఉన్న ల్యాండ్ టైటిలింగ్ చట్టం చేయడంలో ఉన్న ఆంతర్యం ఏమిటంటూ జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ చట్టాన్ని 2023 అక్టోబర్ 31 నుంచే అమలులోకి వచ్చినట్లు వైకాపా ప్రభుత్వం జీవో నెంబర్ 512 ఉత్తర్వులు తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. తద్వారా ఏపీ ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేసి అందుకుగాను చైర్ పర్సన్ తో పాటు కమీషనర్, సభ్యులను నియమిస్తూ 2023 డిసెంబర్ 29న ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ భూభక్షా చట్టం వలన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని,ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకు ఈ చట్టానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదంటూ ప్రభుత్వం మభ్యపెట్టడం ఇదో నాటకం అంటూ విమర్శించారు. ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలంటూ తెదేపా డిమాండ్ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు మహంతి శంకర్రావు, పార్లమెంటరీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆకిరి ప్రసాదరావు, మండల కార్యదర్శి పిన్నింటి సన్యాసినాయుడు, టి ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు విక్రమ్ జగన్నాథం, చౌడువాడ ఎంపీటీసీ ప్రతినిధి పసుపులేటి గోపి, రెల్లివలస సర్పంచ్ ప్రతినిధి ఇజ్రోతు ఈశ్వర రావు, తెదేపా లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు,ఉపసర్పంచ్ కూనిశెట్టి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లల్లోకి ప్రవహించిన మురుగునీరు

### - దుర్గంధాన్ని భరించలేక ప్రజల బెంబేలు - రాకపోకలకు తీవ్ర అంతరాయం



**పూసపాటిరేగ, మే 7, మేజర్‌న్యూస్:** మండలంలోని కుమిలి గ్రామం పారిశుద్ధ్య నిర్వహణలో అధ్వానంగా మారింది. మురుగు కాలువలపై పలకలు వేయడంతో పాటు కాలువల్లో ప్లాస్టిక్ వంటి వ్యర్థ పదార్థాలను నింపేయడంతో స్థానికులు దుర్గందాన్ని భరించలేక ముక్కుపుటలు అదిరిపోతున్నాయి. దీనికి తోడు తాజాగా వర్షం కూడా తోడవడంతో వ్యర్థ జలాలన్నీ ఇళ్లల్లోకి ప్రవహించడంతో అక్కడ ఉన్న వారంతా దుర్గంధాన్ని భరించలేక బయటకు పరుగులు తీశారు. రహదారులపై కూడా వ్యర్థ జలాలు ప్రవహించడంతో రాకపోకల కూడా తీవ్ర అంతరాయం ఏర్పడింది. తప్పనిసరి పరిస్థితుల్లో రాకపోకలు సాగించేవారు మురుగునీరు జల ప్రవాహంలోనే కాలినడకన అతి కష్టం మీద రాకపోకలను సాగించాల్సి వచ్చింది. సమీపంలో మద్యం దుకాణం ఉండడంతో మద్యం దుకాణానికి సంబంధించిన ప్లాస్టిక్ గ్లాసులు, వ్యర్థాలు వంటివి కాలువల్లో వేయడంతో అవి పేరుకుపోయి తాజాగా పడిన భారీ వర్షపు జల్లుల వలన దుర్గంధమంతా ఇళ్లల్లోకి ప్రవహించడం వలన పంచాయతీ కార్యదర్శి కి అక్కడ ఉన్నవారు ఫిర్యాదు చేశారు. దీనితో తాత్కాలిక ప్రాతిపదికన పేరుకుపోయిన దుర్గంధాన్ని తొలగించే విధంగా చర్యలు చేపట్టారు.

# మన్యం వీరుడు అల్లూరికి ఘనంగా నివాళులు



**బొబ్బిలి, మే 7, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలం రాజచెరువువలస గిరిజన గ్రామంలో మన్యం వీరుడు అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు శత వర్ధంతిని పురష్కరించుకొని సోమవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ మేరక సమరసతసేవాఫౌండేషన్ డివిజన్ ధర్మప్రచారక్ ధూపంవాసు మాట్లాడుతూ భారతదేశం కోసం దేశరక్షణకు విదేశీయుల నుండి ముప్పు వాటిల్లకుండా తనప్రాణాలను సైతం భారతమాతకు అర్పించిన మహోన్నతుడు స్వర్గీయ అల్లూరి సీతారామరాజు అని అన్నారు. గ్రామస్థులు మండలరామారావు రాయలపా పారావు హనుమంతులక్ష్మణ మహిళలు బాలవికాసకేంద్రం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించిన సాధారణ పరిశీలకులు



**పార్వతీపురం, మే 7, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కొనేందుకు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని సాధారణ ఎన్నికల పరిశీలకులు ప్రమోద్ కుమార్ మెహర్ద పరిశీలించారు. పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, అరకు పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి నిశాంత్ కుమార్ తో కలసి మంగళవారం సందర్శించారు. ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా ఓటర్లకు అందుతున్న సహకారం, జాబితాలో ఓటరు పేరు ఉన్నది లేనిది తనిఖీ చేశారు. అక్కడ నుండి పోలింగ్ కేంద్రం లోని పోలింగ్ సరళి, బ్యాలెట్ పేపర్లు, కవర్లు పంపిణీ, బ్యాలెట్ బాక్స్ ఏర్పాటును నిశితంగా గమనించారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులతో మాట్లాడి వసతుల కల్పనపై ఆరా తీశారు. ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద ఏర్పాట్లు సక్రమంగా, సౌకర్యంగా ఉన్నట్లు తెలపడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ కల్పించిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వివిధ శాఖల ఉద్యోగులు వినియోగించుకోవాలని పరిశీలకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం అసెంబ్లీ నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ కె.హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విప్లవ వీరుడు అల్లూరి సీతా రామరాజు శత వర్ధంతి




**విజయనగరం టౌన్, మే 7, మేజర్‌న్యూస్:** విప్లవ వీరుడు అల్లూరి సీతా రామరాజు శత వర్ధంతి సందర్భంగా క్షత్రియ పరిషత్, యూత్ పరిషత్ అద్వర్యంలో అల్లూరి కి ఘన నివాళీలు అర్పించారు క్షత్రియ పరిషత్‌లో గల అల్లూరి విగ్రహం, డాక్టర్ పి వి జి రాజు విగ్రహాలకి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భం గా క్షత్రియ పరిషత్ సహ అధ్యక్షులు సాగి శివాజీ రాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు జీవిత చరిత్రను గుర్తు చేసారు, కేవలం రెండు పదుల వయస్సులోనే అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య పాలకుల గుండెల్లో విప్లవాగ్ని రగిల్చిన నాయకుడు అల్లూరి అని అన్నారు. తన 18 ఏటనే సన్యాసం తీసుకున్నా అమాయక గిరిజనుల మీద బ్రిటిష్ వాదులు చేస్తున్న దౌర్జన్యాలు సహించలేక అమాయక గిరిజనులకి అండగా నిలవాలని వారి అందరిలో విప్లవ జ్యోతి ని వెలిగించిన వ్యక్తి అల్లూరి. వారికి ఏ సమస్య వొచ్చిన ఆ సమస్యకి పరిష్కారం చూపుతు ఏ అనారోగ్య సమస్య వొచ్చిన వైదుని గా సేవలందిస్తూ సుమారు 18 గ్రామాల గిరిజనులకి నాయకుడు అయ్యారు గిరిజనులకి గెరిల్లా యుద్ధ విద్య నైపుణ్యాన్ని భోదించి గురువు గా వారికి హస్త సాముద్రిమము జ్యోతిష్యం చెపుతూ మూలికా వైద్యం చేస్తూ వైద్యుడిగా వారిలో ధైర్యాన్ని నింపే భోదకుడిగా గుర్రాలని సవారి చేయటం వంటి ఎన్నో విద్యలలో ఆరితేరిన అల్లూరి తన పోరాటానికి ఆయుధాల అవసరం గుర్తించి ఒకే సమయం లో పోలీసు స్టేషన్ల మీద దాడి చేసి ఆయుధాలాను సమకూర్చి బ్రిటిష్ వారి గుండెల్లో నిద్రించే వారని అన్నారు. ఆ రోజులలో అల్లూరి ని వెతకటానికి బ్రిటిషర్లు సుమారు 43 లక్షల రూపాయలు వ్యయం చేసిన ఫలితం శూన్యం అని చేతులెత్తేశారని గుర్తు చేశారు. 60 ఎకరాల భూమిని బ్రిటిషర్లు అల్లూరికి ఇవ్వగా సున్నితం గా తిరస్కరించిన గొప్ప వ్యక్తి అల్లూరి అని తన ప్రాణాలు పోతాయి అని తెలిసిన అమాయక గిరిజనుల ప్రాణాలను రక్షించటానికి బ్రిటిషర్ల దగ్గరికి వెళ్లిన ధైర్యవంతుడు. అల్లూరి గుండెల్లో తుపాకీ గుళ్ళ దూసుకు పోతున్నా వందేమాతరం అంటూ దేశభక్తిని చాటుకున్న అల్లూరి దేశ ప్రజలందరికీ స్పూర్తిదాయకమైన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కె ఎస్ ఎన్ రాజు, రామచంద్ర రాజు కృష్ణం రాజు శేఖర్ రాజు చిట్టి బాబు యూత్ పరిషత్ సభ్యులు తదితరులు

# సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా

### వ్యయ పరిశీలకులు నవీన్ కుమార్ సోనీ



**శ్రీకాకుళం, మే 7, మేజర్‌న్యూస్:** సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలని, కంట్రోల్ రూమ్ సిబ్బంది మరింత అప్రమత్తంగా పనిచేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు నవీన్ కుమార్ సోనీ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ సందర్శించారు. ఎంసీసీ నోడల్ అధికారులతో ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ వాట్సాప్, ట్విటర్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, షేర్‌చాట్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సోషల్ మీడియా కమ్యూనికేషన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా వివిధ రకాల విషయాలపై పోస్టులు చేస్తుంటారని, అందులో ముఖ్యంగా ఎన్నికలకు సంబంధించిన అంశాలను గుర్తించాలని సూచించారు. ఎన్నికల క్యాంపియన్‌లో భాగంగా అభ్యర్థులు సోషల్ మీడియా ద్వారా వీడియోలు, ఫొటోలు, వాయిసరికార్డు, మెసేజ్‌లు, పోస్టర్లు పాంప్లెంట్ల ద్వారా ప్రచారం చేసుకుంటారని అన్నారు. సోషల్‌మీడియా సెల్‌కు సంబంధించిన అధికారులు, సహాయ సిబ్బంది ప్రతీరోజూ పూర్తిస్థాయిలో ఆయా ప్లాట్‌ఫామ్స్‌ను పరిశీలించి, ఆ వివరాలను ఏఆర్‌ఓలకు పంపించి ఎక్స్పెండిచర్ రిజిస్టర్లో నమోదు చేయాలని చెప్పారు. అలాగే జిల్లాకు సంబంధించిన అభ్యర్థులు, వ్యక్తులు, లింగ, కుల, మత, వర్గ విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉన్నా, వ్యక్తిగత దూషణలు, తప్పుడు వార్తలు ప్రసారం చేయడం లాంటివి ఉన్నా వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) నోడల్ అధికారికి పంపాలని సూచించారు. సోషల్ మీడియా సెల్ యాక్టివ్‌గా ఉండాలని, సంబంధిత అంశాలను గుర్తించడం, కమ్యూనికేషన్, డాక్యుమెంటేషన్, రిపోర్టింగ్ సరైన పద్ధతిలో చేయాలన్నారు. అలాగే ఫేక్ న్యూస్ లు, పెయిడ్ న్యూస్ లపై ఎంసీఎంసీ కమిటీ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల నోడల్ అధికారులైన జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్డీఏ పిడి కిరణ్ కుమార్, సీపీఓ ప్రసన్నలక్ష్మి, డిఐపిఆర్‌ఓ చెన్నకేశవరావు, జిల్లా ఆడిట్ అధికారి సుల్తానా, జిల్లా గృహనిర్మాణ సంస్థ మేనేజర్ గణపతి రావు, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ వాసుదేవరావు, జిల్లా ఖజానా అధికారి మోహన్ రావు తదితరులు వారి వారి పరిధిలో నిర్వహిస్తున్న అంశాలపై వ్యయ పరిశీలకులు నవీన్ కుమార్ సోనీకి వివరించారు.

# విజయవంతంగా హోమ్ ఓటింగ్

### హోమ్ ఓటింగ్‌తో ఆనందభరితులైన ఆబ్సెంట్ ఓటర్లు



**బొబ్బిలి, మే 7, మేజర్‌న్యూస్:** ఈ సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ స్టేషన్ కి వెళ్లి ఓటు వేయలేని 85 సంవత్సరాల వయసు కలవారు,40 శాతం ఆ పైన వైకల్యంతో ఉన్నవారుకొరకు వారుకుడా వారి ఓటును వినియోగించుకొనేలా ఎలక్షన్ కమిషన్ లిహోమ్ వోటింగ్‌లి ను ప్రవేశపెట్టింది. ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి ఎన్నికల సిబ్బంది వారి ఇంటికే వెళ్లి పోస్టల్ బాలట్ ద్వారా ఓటు వేసే వేసులు బాటు కల్పించిందని రిటర్నింగ్ అధికారి సాయి శ్రీ తెలియచేసారు. ఇందుకు సంబంధించి మంగళవారం బొబ్బిలి నియోజక వర్గంలో హోమ్ వోటింగ్ నిర్వహించేందుకు సిబ్బందిని,అవసరమైన సామాగ్రిని ఎలక్షన్ డి టి ఆర్ సాయి కృష్ణ అందించి ప్రక్రియను ప్రారంభించారు . హోమ్ వోటింగ్ నిర్వహణ ఎఎల్‌ఎంటి జె సి రాజు పర్యవేక్షణలో పోల్ అధికారులు సిహెచ్ రమణ,ఆర్ గౌరీ శంకర్, ఎం నాగభూషణం, వి. భాస్కర రావు, సూక్ష్మ పరిశీలకులు జె వెంకటేష్ హోమ్ వోటింగ్ ప్రక్రియను నిర్వహించారు.బొబ్బిలి అగ్రహారంవీధి, మహారాణి పేటలో ఒక్కొక్కరు చొప్పున, రామభద్రపురం మండలం బుసాయివలస లో ఒకరు, తెర్ల%శీ% మండలం కునాయి వలస లో ఇద్దరు, జన్నివలస లో ఒకరుహోమ్ వోటింగ్ ద్వారా ఓటును సద్వినియోగం చేసుకున్నారు. వారిలో ఇద్దరు సీనియర్ సిటిజన్స్, 4 గురు శారీరక దివ్యంగులు మొత్తం 6 గురు ఓటర్ల ఇండ్లకు వెళ్లి హోమ్ వోటింగ్ నిర్వహించారు. బొబ్బిలిలో హోమ్ వోటింగ్ ను ఏఆర్వో లు త్రినాధ రావు నాయుడు, ఏఆర్వో సులోచనా రాణి పరిశీలించారు. ఈసందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ మొదటి సారిగా ప్రవేశపెట్టిన ఇంటివద్దకే వెళ్లి ఓటు వేయించే (హోమ్ వోటింగ్) ప్రక్రియలో పాల్గొనటం చాలా ఆనందంగా వున్నదని అన్నారు. సిబ్బందే స్వయంగా ఇంటికి వెళ్లి పోలింగ్ స్టేషన్ కు వెళ్లలేని వారి చేత ఓటు వేయించటంతో ఓటర్లతో పాటు కుటుంభ సభ్యులు కూడా సంతోషం వ్యక్త చేశారని జె సి రాజు తెలిపారు. వీరితో పాటు గెజిటెడ్ అధికారులు రవి కుమార్, తిరుమల ప్రసాద్, త్రినాధ రావు వీడియో గ్రాఫర్ రాజన్ ఏఎస్ఐ చిన్నయ్య బి ఎల్‌ఓలు లు శశిభూషన్, జయమ్మ, పార్ధ సారధి, జయపాల్, స్వాతి, గౌతమ్ కుమార్ లు పాల్గొన్నారు.

# శ్రీకాకుళంలో గెలుపు శంకరన్నదే



**శ్రీకాకుళం, మే 7, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి గొండు శంకర్ గెలుపు తధ్యమని తెలుగుదేశం శ్రేణులు వ్యాఖ్యానిస్తున్నాయి. నియోజకవర్గ ప్రచార పర్వంలో ముందంజలోనున్న శంకర్ వివిధ వర్గాలను కలుపుకుంటూ ముందుకు సాగుతున్నారు.సతీమణి స్వాతి తనదైన శైలిలో ప్రచార పర్వ నిర్వహిస్తూ నియోజకవర్గాన్ని చుట్టుముడుతున్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో శంకర్ కొనసాగించారు గార మండల మాజీ యం . పి. పి గొండు బాస్కర్రావు, కోంకెన ఆదినారాయణ, బిజెపి మండల అధ్యక్షుడు ఆరింగి తిరుపతి రావు, సైరిగాం నాయుకులు ఇప్పాకుల రాజు, మెగదలపాడు, పేర్లవానిపేట గ్రామ పెద్దలు పాల్గోనడం జరిగింది. వర్షన్ని కూడ లెక్కచేయకుండా సూపర్ సిక్స్ పతకాలు గురించి చెబుతూ జగన్మోహన్ రెడ్డి గారి అరచక పాలన, అభివృద్ధిశూన్యం, లిక్కర్ పాలన నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి అంటడం విద్యుత్ ఛార్జీల పెంపును భరించ లేక జనలు రోడ్లు ప్రక్కన చెట్లు కింద పడుకోనే దూస్తతి రావడం మొదలైన విషలు గురించి వివరించడం రాష్ట్ర సమగ్రాభివృది, ప్రజల సంక్షేమం లక్ష్యంగా ఏర్పడిన కూటమిని ప్రజల ఆదరణ రోజురోజుకూ పెరుగుతూ వస్తోందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక మరోసారి వినేందుకు అవకాశం ఇవ్వకుండా పరదాల మాటున పర్యటించారని, నిరసన తెలియజేసే అవకాశం లేకుండా నిరంకుశంగా వ్యవహరించి ఆంక్షలు విధించారని విమర్శించారు. స్థానిక మంత్రి ఇంటికే పరిమితం అయ్యారని ఎద్దేవా చేసారు. అయిదేళ్లలో ఒక్కనాడు కూడా ప్రజల కష్టాలు, ఇబ్బందులు తెలుసుకునే ప్రయత్నమే వైసీపీ నేతలు చేయలేదన్నారు. పెరిగిన ధరలను నియంత్రించడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. పెరిగిన ధరలు, విద్యుత్ చార్జీలు, పన్నుపోటులతో ప్రజలపై ఆర్థిక భారం మోపారని ధ్వజమెత్తారు. సంపద సృష్టించడం చేతకాక, ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని, ప్రజల తలసారి ఆదాయం తగ్గి అప్పులభారం పెరిగిందన్నారు. పేదలు మరింత పేదరికంలో కూరుకుపోతే, పాలకులుమాత్రం సహజవరులు దోచుకుని కోట్లు కూడగట్టుకు న్నారని ఆరోపించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కర్షకులు, యువత ఇలా అన్నివర్గాల వారిని ప్రభుత్వం వంచించ్చిందని అన్నారు. వారి వైఫల్యాలను ఎత్తిచూపితే తట్టుకోలేక, అసత్య ప్రచారాలతో ఎదురుదాడికి దిగుతున్నారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం, అ పార్టీ నేతలపై అన్నివర్గాల్లో అసంతృప్తి, వ్యతిరేకత గుడుకట్టుకుని ఉందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రాన్ని కాపాడుకోవాలని, ప్రజలకు మంచి భవిష్యత్తునివ్వాలన్న లక్ష్యంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చొరవతో ప్రధాని మోడి సహకారంతో చంద్రబాబు కూటమిగా ఏర్పడ్డారని, ఎన్డియే కూటమిని ప్రజలు కూడా హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నారని తెలిపారు. కూటమికి పట్టం కట్టి, కష్టాలను రూపుమాపేందుకు ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి సూపర్ సిక్స్ పథకాలు, ఉమ్మడి మేనిఫెస్టో రూపొందాయని, వాటిని చిత్తశుద్ధితో చంద్రబాబు నాయుడు అమలు చేస్తారని హామీనిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో తాను కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో తమ ఇద్దరినీ అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిటెడ్
# పోస్టల్ బ్యాలెట్ బాక్స్‌కు సీలు



**పార్వతీపురం, మే 7, మేజర్‌న్యూస్:** చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, ఎ.పి. సెక్రటేరియట్, వెలగపూడి, అమరావతి సూచనల మేరకు 01-అరకు పార్లమెంటరీ నియో జకవర్గంనకు సంబంధించి పోస్టల్ డిపార్ట్‌మెంట్ నుండి అందుతున్న సర్వీస్ ఓటర్లకు సంబంధించిన అన్ని ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ (ఇటిపిబి) ల బ్యాలట్ బాక్స్ (ట్రంక్ పెట్టె) కు అరకు పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి మరియు కలెక్టర్ నిశాంత్ కుమార్ 01-అరకు పార్లమెంటరీ నియోజకవర్గంలో పోటీ చేసే రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో మంగళవారం సీలు వేశారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవనాయుడు పాల్గొన్నారు.

## మాడుగులలో రెండో రోజు
# కొనసాగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



**మాడుగుల, మే 7, మేజర్‌న్యూస్:** మాడుగుల ఆర్సిఎం స్కూల్ లో రెండో రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. మంగళవారం మాడుగుల నియోజకవర్గం నుండి కాకుండా ఇతర ప్రాంతాలను కూడా ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కు తరలిరావడంతో పాఠశాల కిటకిట లాడింది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోస్టర్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కార్యక్రమం జరుగుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సత్యవేణి తెలిపారు.

# క్షేత్ర స్థాయిలో ఆరోగ్య సమస్యలను గుర్తించాలి



**మక్కువ, మే 7, మేజర్‌న్యూస్:** గ్రామాల్లోని ఆరోగ్య సమస్యలును క్షేత్రస్థాయిలో గుర్తించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి జగన్ మోహనరావు తెలిపేరు. మండలంలోని మక్కువ, శంబర పిహెచ్సీల పరిధిలో మంగళవారం నిర్వహించిన "ఆశా డే" కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పలు సూచనలు, సలహాలును తెలుపుతూ గర్భిణీలు, బాలింతలు, శిశువులలో ఏ చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే హై రిస్కూ పరిగణించి తగు చికిత్స అందించి పర్యవేక్షించాలన్నారు. గ్రామాల్లో ఎవరికైనా జ్వరపీడిత లక్షణాలు ఉన్నట్లయితే ఆలస్యం చేయకుండా నిర్ధారణ పరీక్షలు జరిపించి మలేరియా,డెంగ్యూగా గుర్తిస్తే ఉన్నతాధికారులకు తక్షణమే తెలియజేయాలన్నారు. ప్రతీ ఒక్కరూ డ్రైడే పాటించేలా సంబంధిత శాఖల సమన్వయంతో ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అయిదేళ్లలోపు పిల్లలో పుట్టుకలో, ఎదుగుదల లోపాలను గుర్తిస్తే జిల్లా కేంద్రంలో డిఈఐసికి రిఫర్ చెయ్యాలన్నారు. రక్త హీనత, హైరిస్క్ గర్భిణీలను దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి చేర్చేందుకు తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాన్ని తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ఆశా కార్యకర్తలు వారి పరిధిలోగల గర్భిణీలు, బాలింతలుకు కిల్కారి వాయిస్ సందేశాన్ని వినేలా చూడాలన్నారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ, వైద్యాధికారులు డాక్టర్లు జి హరికృష్ణ, కిరణ్ కుమార్, నిఖిల, సిహెచ్ఓ శకుంతల, సూపర్వైజర్స్ విజయలక్ష్మి, రాజశేఖర్, డివి రత్నం, సరస్వతి, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పిలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రిసెప్షన్ సెంటర్ల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు

**- పటిష్టంగా స్ట్రాంగ్ రూమ్‌లను రూపొందించాలి - జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి**
**- రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలించిన అబ్జర్వర్లు**



**విజయనగరం బ్యూరో, మే 7, మేజర్‌న్యూస్:** రిసెప్షన్ సెంటర్లవద్ద పక్కాగా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు హనీష్ చాబ్రా, తలాత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా, జిల్లా ఎస్పీ దీపికతో కలిసి దెంకాడ మండలంలోని లెండి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న రిసెప్షన్ సెంటర్ ను మంగళవారం పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్లు, స్ట్రాంగురూములు, బారికేడింగ్, పార్కింగ్, భోజన ఏర్పాట్లు పై అధికారులతో సమీక్షించారు. లెండి కళాశాలలో రాజాం, చీపురుపల్లి, గజపతినగరం, నెల్లిమర్ల, శృంగవరపుకోట నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జరుగుతుందని, ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రిసెప్షన్ సెంటర్లో ఏర్పాటు ప్రణాళికా బద్ధంగా జరగాలన్నారు. పోలింగ్ అనంతరం ఇవిఎంలను తీసుకువచ్చే అధికారులు, సిబ్బంది, రిసెప్షన్ సెంటర్ సిబ్బంది రాకపోకలకు ఎక్కడా ఇబ్బంది పడకుండా కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇవిఎంలను తీసుకొని రావడానికి, స్ట్రాంగురూములోకి తరలించడానికి, అవసరమైన పత్రాలను నింపేందుకు, అందజేసేందుకు వీలుగా కౌంటర్లు ఉండాలన్నారు. బస్సులు, అధికారుల వాహనాలు లోపలికి రావడానికి, సిబ్బందిని దించి బయటకు వెళ్లడానికి వీలుగా వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేయాలని, ఎక్కడా ట్రాఫిక్ జామ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది ఇవిఎంలతో లోపలికి వచ్చిన దగ్గరనుంచి, తమకు కేటాయించబడ్డ కౌంటర్లకు సులువుగా చేరుకొనేవిధంగా, అందరూ గుర్తించే విధంగా నేమ్ బోర్డులు, డైరెక్షన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా పటిష్టమైన భద్రత నడుమ ఇవిఎం స్ట్రాంగ్ రూములను సిద్ధం చేయాలని, పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ ఎస్డి అనిత, రిసెప్షన్ సెంటర్ నోడల్ అధికారులు మెప్మా పిడి ఎం.సుధాకరావు, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, జెడ్పి సిఇఓ శ్రీధర్ రాజా, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ భాస్కరావు, డిఎస్ఓ మధుసూదనరావు, ట్రాన్స్‌కో ఎస్ఇ లక్ష్మణరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ విజయరత్నం, రెవెన్యూ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మన్యం వీరుడు అల్లూరి నూరవ వర్ధంతి



**విజయనగరం టౌన్, మే 7, మేజర్ న్యూస్:** మన్యం వీరుడు అల్లూరి నూరవ వర్ధంతి ని అల్లూరి సేవా సమితి ఆద్వర్యంలో అధ్యక్షుడు కె ఏ ప్రసాద్ రాజు కార్యదర్శి సాగి శివాజీల చేతుల మీదుగా నిర్వహించారు. ముందుగా దాసన్న పేట అల్లూరి సీతారామా రాజు జంక్షన్ లో గల విగ్రహానికి పూల మాలలు సమర్పించి కార్యనిర్వాహక సభ్యులు జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం అధ్యక్షులు శివ మాట్లాడుతూ 22 సంవత్సరాల వయస్సు లోనే బ్రిటిష్ వారి పై తిరుగుబాటు చేసిన వీరుడు అల్లూరి అని అటువంటి అల్లూరి స్ఫూర్తిని ప్రతివ్యక్తి పొందాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. అల్లూరి సీతారామ రాజు బహుముఖ ప్రజ్ఞాశాలి అని మూలికా వైద్యుడు హస్త సాముద్రికం గుర్రపు స్వారీ జ్యోతిష్య శాస్త్రం వంటి ఎన్నో అంశాలలో నిపుణులు అని గుర్తు చేసారు అల్లూరి అంటే ఏ ఒక్క కులానికో మతానికో సంబంధించిన వ్యక్తి కాదని,అందరివాడని అల్లూరి అంటే ఒక సామూహిక శక్తి అని కొనియాడారు. మేజర్ గుడాల్ వంటి బ్రిటిషర్ అల్లూరి కరచాలనం కోసం చేయి చాపితే బ్రిటిషర్లని నేను తాకను అని చేయి వెనక్కి నెత్తిన దేశభక్త అల్లూరి సొంతం అని 90 గ్రామాలను ఆ గ్రామాలలో గిరిజనులని కాపాడటం కోసం ప్రాణత్యాగానికి సిద్ధమై రూథర్ ఫర్డ్ చేతిలో 27 సంవత్సరాల వయస్సు లోనే మాతృభూమి లో వొదిగిపోయిన అల్లూరి ధైర్య సాహసాలు ఎంతో గొప్పవని కొనియాడారు. ఈ కార్యక్రమం లో అల్లూరి సేవ సమితి సభ్యులు చంటి రాజు ఎస్ ఎన్ ఏఎం రాజు వర్మ రాజు గదుల సత్యలత మరియు సభ్యులు పాల్గొన్నారు.

# మాడుగులలో అల్లూరి 100వ వర్ధంతి వేడుకలు




**మాడుగుల, మే 7, మేజర్‌న్యూస్:** మాడుగుల బస్టాండ్ ఆవరణలో అల్లూరి సీతారామరాజు యువజన సేవా సంఘం, దుర్గాదేవి మోదమాంబ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం అల్లూరి సీతారామరాజు దేశానికి చేసిన సేవలు గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మోటార్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచ్చియ్యమ్మ పేరంటాల ఉత్సవం



**తెర్లాం, మే 7, మేజర్‌న్యూస్:** మండలంలో గల పాముల వలస గ్రామంలో మంగళవారం అచ్చియమ్మ పేరంటాల ఉత్సవం ఘనంగా నిర్వహిం చారు. ప్రతిఏటా జరుపుకొనే ఈ ఉత్సవానికి బడే వంశీయులు సుదూర ప్రాంతాలనుండి ఆ పేరంటాల. ఉత్సవానికి హాజరై ఆ తల్లి కి ముడుపులు మ్రొక్కులు చీరలు చూపి వారి భక్తిని చాటుకున్నారు. విద్యా ఉద్యోగ రంగాలలో వారు రాణించడం పట్ల ఆ తల్లిని వేడుకొని ఆరాధించుకున్నారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు.

# కాశీలో శ్రీకాకుళం బృందం నృత్య ప్రదర్శన

**- కళలు కలలుగా మిగిలిపోకూడదు - కల నెరవేరే వరకు కష్టపడాలి - నృత్యకారిణి జక్కువ అవంతిక**



**నరసన్నపేట, మే 7, మేజర్‌న్యూస్:** కళలు కలలుగా మిగిలిపోకూడదని, కల నెరవేరే వరకు కష్ట పడాలని, కష్టపడితే ఫలితం తథ్యమని శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట మండలం, పోలాకి గ్రామానికి చెందిన నృత్యకారిణి జక్కువ. అవంతిక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాట్లాడుతూ గురుదేవోభవ, నా గురువులు పి.కీర్తి ప్రియా గారు, ఎన్.సత్యభాను గారు, హరి రామ్ మూర్తి గారులకు, నాకు జన్మనిచ్చిన తల్లితండ్రులకు వినయపూర్వకంగా నమస్కరిస్తూ, ప్రఖ్యాత పుణ్య క్షేత్రమైన కాశీలో గల శ్రీ వాగ్దేవి వాయిద్య,సంగీత, కళా నృత్య సంస్కృతి సంస్థ కాశీవిశ్వేశ్వరునికి సమర్పిస్తున్న నృత్యాంజలి కార్యక్రమంలో పాల్గొనేందుకు పోలాకి గ్రామానికి చెందిన శ్రీ సాయి నటరాజ నృత్య నికేతన్ కు ఆహ్వానం అందిందని, కాశీలో గంగా ఘాట్లో సోమవారం తమ బృందం నృత్య ప్రదర్శన ఇచ్చారని, నృత్యం నేర్చుకున్ననాటినుంచి కాశీలో ప్రదర్శన ఇవ్వాలనేది చిరకాల కోరికని, ఈ రోజు కల నెరవేరినందుకు ఆనందంగా ఉందన్నారు. తనతో పాటు శిష్య బృంద సభ్యులు తేజశ్వని, లేఖన కూడా నృత్యం చేశారన్నారు. ఈ సందర్భంగా అవంతికాకు తల్లితండ్రులు, గురువులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

# ఎల్ కోట మండలంలో మందగించిన పారిశుద్ధ్యం ఇబ్బంది పడుతున్న ప్రజలు

**లక్కవరపుకోట, మే 7, మేజర్‌న్యూస్:** మండలం లోని ఎల్ కోట మేజర్ పంచాయతీ లో పారిశుధ్య పనులు గత కొంతకాలంగా మందకొడిగా సాగుతున్నాయి అన్ని వీధుల్లో కాల్వల సుబ్రత అలాగే చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడం తో ఇళ్లల్లో చెత్త బుట్టలో చెత్త నిండి పోయి ఎక్కడ బడితే అక్కడ దుర్వాసన వస్తుంది ఈ విషయము పై పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ ని వివరణ అడగగా సిబ్బంధీ కొరత ఉందని విడతల వారి పారిశుధ్య పనులు చేపడుతున్నారు అని అన్నారు అయితే గ్రామస్థులు పారిశుధ్య పనులు తీరు పై అసహనం వ్యక్తం చేస్తున్నారు వీధుల్లో తిరగ వల్సిన చెత్త సేకరణ రిక్షాలను కార్మికుల ఫంక్షన్స్ దగ్గర వాడుకుంటున్నారని తప్పితే ఇళ్ల వద్ద చెత్తను సేకరించడము లేదని విమర్శిస్తున్నారు

దీని పై ఇప్పటికే ఎంపీడీఓ దృష్టికి ఈ సమస్యను తీసుకువెల్లి నట్లు సమాచారం ఈ మధ్య కురిసిన వర్షము కారణముగా చెత్త కొంత కొట్టుకు పోయిన అక్కడక్కడ చెత్త గుట్టలు గా దర్శనం ఇస్తుంది చూడాలి ఈ విషయం పై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గుడ్డిప గ్రామంలో పిడుగుపాటుకు

# రెండు ఆవులు మృతి



**రావికమతం, మే 7, మేజర్‌న్యూస్:** మండలంలో గుడ్డిప గ్రామానికి చెందిన రెండు పాడి ఆవులు పిడుగుపాటుకు మృతి చెందాయి. మంగళవారం ఉదయం ఉరుములతో కూడిన వర్షం తో పాటు పిడుగులు పడడం తో గ్రామానికి చెందిన గల్లా చినబాబుకు చెందిన రెండు ఆవులు మృతి చెందాయి. వ్యవసాయ కల్లాల వద్ద ఉన్న ఆవులు పాలు పితికి చినబాబు ఇంటికి వెళ్లారు. ఉరుములతో కూడిన వర్షం పడటంతో ఆవులను పాకలో కడదామని వచ్చిన రైతు తన రెండు ఆవులు మృతి చెంది అచేతనంగా పడి ఉండడంతో తీవ్ర దుఃఖముల మునిగిపోయారు.

# జిల్లాలో ప్రారంభమైన హెూమ్ ఓటింగ్



**విజయనగరం బ్యూరో, మే 7, మేజర్‌న్యూస్:** జిల్లాలో హెూమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యింది. పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయడానికి అవకాశం లేని 85 ఏళ్లు పైబడిన వయో వృద్దులు, 40 శాతం వికలాంగత్వం దాటిన విభిన్న ప్రతిభావంతులు తమ ఇంటివద్దనే ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ ఈ ఏడాది కొత్తగా అందుబాటులోకి తీసుకువచ్చింది. హెూమ్ ఓటింగ్ సదుపాయాన్ని వినియోగించుకోవడానికి 86 మంది దివ్యాంగులు, 156 మంది వయో వృద్దులు దరఖాస్తు చేసుకున్నారు. వీరి ఇళ్లకు వెళ్లి ఓటు తీసుకొనే ప్రక్రియ మంగళవారం ప్రారంభించారు. సెక్టార్ అధికారుల పర్యవేక్షణలో, పిఓలు, బీఎల్వోలు, మైక్రో అబ్జర్వర్లు, పోలీసు సిబ్బంది, దరఖాస్తు చేసినవారి ఇంటింటికి వెళ్లి, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో హెూమ్ ఓటింగ్ చేయించారు.

## దాస్ అన్నకు మద్దతుగా ప్రచారంలో

# దూసుకుపోతున్న వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ



**జలుమూరు, మే 7, మేజర్‌న్యూస్:** జలుమూరు మండల పరిధిలో గల సైరిగాం, తిమడాం, మాకివలస, పర్లాం, ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్ద బాబు,వైస్ ఎంపీ తంగి మురళీకృష్ణ, తదితరులు ఈ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి ధర్మాన కృష్ణ దాస్ అన్న గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు, ధర్మాన పద్మప్రియ వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ, ఇప్పుడు మీరందరూ ఒక్కసారి గమనించండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం 99 శాతం సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రతి పేదవాడు కళ్ళల్లో ఆనందాన్ని మన సీఎం జగన్ మోహన్ రెడ్డి ఈరోజు నింపారు, ప్రతి ఇంట్లో అవ్వతాతల పెన్షన్, తల్లులకు అమ్మఒడి పథకం చిన్నారులకు నాణ్యమైన విద్యను విద్యావ్యవస్థను మెరుగుపరిచి కార్పొరేట్ స్కూల్ కి ధీటుగా ఈనాడు ప్రతి గ్రామంలో నాడు నేడు స్కూల్లు ఏర్పాటు చేశారు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా అభివృద్ధి చేశారు, ఇది మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి కాదా అని మన సీఎం జగన్ మోహన్ రెడ్డి మీకు అడుగుతున్నారు. ఒక్కసారి మీరందరూ ఆలోచించండి హామీలు ఇచ్చి నెరవేర్చినటువంటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి మీరు అండగా ఉండండి. మోసపూరితమైనటువంటి మాటలు చెప్పి మిమ్మల్ని మోసం చేసినటువంటి దొంగ ప్రభుత్వాలని నమ్మవద్దు.. ఒక్కసారి మీరు ఆలోచించుకోని.రాబోతున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి ధర్మాన దాస్ అన్నను మరొకసారి నరసన్నపేట నియోజకవర్గం శాసనసభ్యుడుగా, మీరంతా ఆశీర్వదించి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో దాస్ అన్నను ఎమ్మెల్యేగా ఎంపీగా తిలక్కను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మీ అందరికి మనవి చేస్తున్నాము.ఈ కార్యక్రమానికి వైస్ ఎంపిపి తంగి మురళీకృష్ణ కోరారు.. వైస్ ఎంపీపీ బగ్గు రామకృష్ణ తనయుడు బగ్గు గౌతమ్,ధర్మాన జగన్, అక్కురాడ సర్పంచ్ తనయుడు చల్ల కిరణ్ బోర రామకృష్ణ, ఆదినారాయణ, తిరుమల, కరవంజ సర్పంచ్ నేతాజీ ఎంపీటీసీ చందు, తిమడం ఎంపీటీసీ వి ఆసిరినాయుడు, రావడా సింహాచలం, మాకివలస వైస్ సర్పంచ్ అప్పలనాయుడు,పర్లాం, త్రినాధరావు,వెలమల దొరబాబు, యమ్ గోవిందరావు,నాగరాజు,గ్రామ పెద్దలు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# పోలింగ్ బూత్‌లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకం

**- మాక్ పోలింగ్ ఉదయం 5.30 కె ప్రారంభించాలి - సూక్ష్మ పరిశీలకుల శిక్షణలో జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి**



**విజయనగరం బ్యూరో, మే 7, మేజర్‌న్యూస్:** పోలింగ్ బూత్ లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రారంభం నుండి పూర్తయ్యేవరకు ప్రతి అంశాన్ని క్షున్నంగా పరిశీలించి అనెక్షర్– 28 లో రిపోర్ట్ ను సాధారణ పరిశీలకులకు పంపవలసి ఉంటుందని స్పష్టం చేస్జారు. పి.ఓ. లకు, ఎపిఓలకు, ఎం.ఓ లకు ఇప్పటికే 3 సార్లు శిక్షణలు పూర్తి చేయడం జరిగిందని మానవ తప్పిదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియం లో సూక్ష్మ పరిశీలకులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో సాధారణ పరిశీలకులు తలేత్ పర్వేజ్ ఇక్బాల్ , హనీష్ చాబ్రలతో కలసి కలెక్టర్ శిక్షణా కార్యక్రమం లో సూక్ష్మ పరిశీలకుల విధులను, బాధ్యతలను గురించి వివరించారు. సూక్ష్మ పరిశీలకులంతా 12 వ తేదీన ఉదయం నియోజకవర్గం స్థాయి లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో రిపోర్ట్ చేయాలనీ ముందుగా పోలింగ్ స్టేషన్ పరిధి లో కనీస సౌకర్యాలను తనిఖీ చేసి సాధారణ పరిశీలకులకు నివేదిక నివ్వాలని తెలిపారు. పోలింగ్ రోజున ఉదయం 5.30 కె మాక్ పోల్ ప్రారంభించాలని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు క్యూ లో ఉన్నవారికి స్లిప్పులను ఇచ్చి పోలింగ్ ప్రక్రియ పూర్తి చేయాలనీ తెలిపారు. సీక్రసి అఫ్ ఓటు ఉండేలా చూడాలని, నిబంధనల మేరకు ఓటింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ బూత్ లో ఎన్నికల సిబ్బంది, పోలింగ్ ఏజెంట్ లు ఎవరికీ కేటాయించిన సీట్లలో వారు కూర్చోవాలని తెలిపారు. పోలింగ్ బూత్ లోనికి వచ్చిన ఓటర్లతో ఏజెంట్లు కాకుండా ఎన్నికల సిబ్బంది మాత్రమే మాట్లాడాలని సూచించారు. బూత్ లో ఎలాంటి కాంపయిన్ జరగకూడదని లోపలకు మొబైల్ ఫోన్ లను అనుమతించరాదని, పార్టీ గుర్తులు, రంగులు, కండువాలు, జండాలు వంటివి ఉండకూడదని స్పష్టం చేసారు. పోలింగ్ బూత్ కు 100 మీటర్ల దూరం లోపల ఎలాంటి ప్రచారం జరగకూడదని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఆర్ .ఓ ఈ వి ఎం క్లోజ్ బటన్ తప్పని సరిగా ప్రెస్ చేయాలనీ తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ ను వెబ్ కాస్టింగ్ , వీడియో గ్రఫి చేయడం జరుగుతుందని, పోలింగ్ ఏజెంట్ లు అభ్యర్థికి ఒక్కరు మాత్రమే బూత్ లో ఉండాలని, మధ్యాహ్నం 3 గంటల తర్వాత ఏజెంట్ రిలీవర్ ఉండకూడదని స్పష్టం చేసారు. మీడియా వారికీ ఎన్నికల కమిషన్ జారీ చేసిన అథారిటీ లెటర్ ఉంటేనే అనుమతించాలని మిగిలిన వారిని అనుమతించకూడదని తెలిపారు. మాస్టర్ ట్రైనర్ సుధాకర్ రావు ఓటింగ్ విధానం , చాలెంజ్ ఓటు, టెండర ఓటు, బ్లైండ్ ఓటు , బిలో ఏజ్ , రెజక్టెడ్ ఓటు తదితర ఓట్లను ఎలా వేయాలనే అంశాలను పిపిటి ద్వారా వివరిం చారు. ఈ కార్యక్రమం లో డి.ఆర్ .ఓ అనిత, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిల్లింగ్ ఆక్ట్ పై ఆడారి కిషోర్

# సవాల్ కి ప్రధాని మోడీ జవాబు

**కూటమి పార్టీలను పిచ్చెక్కేయిస్తున్న వైకాపా నేత ఆడారి ప్రచార శైలి**



అనకాపల్లి, మే 7, మేజర్‌న్యూస్ :2024 (డిఎన్ఎస్): ల్యాండ్ టైటిల్లింగ్ ఆక్ట్ పై నోరు విప్పి, నిజాలు చెప్పాలని ప్రధాని మోడీ కి వైకాపా అనకాపల్లి లోక్ సభ ఇంచార్జి ఆడారి కిషోర్ కుమార్ చేసిన బహిరంగ సవాల్ కు మోడీ జవాబు ఇవ్వడం సంచలనంగా మారింది. సోమవారం కిషోర్ కుమార్ విసిరిన సవాల్ కు అదే రోజు సాయంత్రం అనకాపల్లి లో కూటమి నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మోడీ ల్యాండ్ టైటిల్లింగ్ చట్టం కేంద్రం రూపొందించిందేనన్నారు. దీనిపై అవాస్తవాలు ప్రచారం చెయ్యడం సరికాదన్నారు. ఆడారి కిషోర్ కుమార్ అనకాపల్లి జిల్లాలో చేస్తున్న విస్తృత ప్రచారం తో కూటమి నాయకులూ, క్యాడర్ కు కునుకు పట్టడం లేదు. ప్రతి అంశం పై ఆడారి కిషోర్ వేస్తున్న సహేతుక ప్రశ్నలకు కూటమి నేతల వద్ద సమాధానం లేకపోవడం గమనార్హం.దీనిపై ఆడారి కిషోర్ కుమార్ స్పందిస్తూ ఈ చట్టం పూర్వాపరాలు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ప్రధానికి ఈ సవాల్ విసిరానన్నారు. ఈ చట్టాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని, అయితే అదే బీజేపీ కూటమి సభ్యులు నేడు వైకాపా పై అవాకులు చెవాకులు వ్యాఖ్యానిస్తున్నారన్నారుఅసలు తమ బీజేపీ ప్రభుత్వం ఏమి అమలు చేస్తోందో తెలుసుకోవడమే చేతగాని కూటమి నాయకులూ, అధికార వైకాపా పై నోరు పారేసుకుంటున్నారని మండిపడ్డారు. %కేవలం డబ్బు మాత్రమే ఉంటె చాలదని, కాస్తంత విషయం జ్ఞానం కూడా ఉండాలని ఎద్దేవా చేసారు. ఈ చట్టం పై బహిరంగ చర్చకు రావాలని అనకాపల్లి బీజేపీ లోక్ సభ అభ్యర్థి సీఎం రమేష్ కు సవాల్ విసిరారు.గతంలోనే ఈ చట్టం అద్భుతంగా ఉందని, తమ పార్టీ మద్దతు ఇస్తోందని, టీడీపీ విప్ పయ్యావుల కేశవ్ నాడు అసెంబ్లీ లోనే చెప్పారన్నారు. ఇక కూటమి నేతలు ఏమి మాట్లాడతారన్నారు.ఈ చట్టం పై అవాస్తవాలు ప్రచారం చేస్తున్న టీడీపీ నేతలు చంద్రబాబు, లోకేష్ లపై సిఐడి కి ఫిర్యాదు చేశామని, వాళ్ళు విచారణ చేస్తారన్నారు

# జిల్లాలో వంద శాతం వెబ్ కాస్టింగ్

**-జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి**



అనకాపల్లి, మే 7. సూర్య ప్రతినిధి: జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయంలో పార్లమెంటుకు పోటీ చేస్తున్న అభ్యర్ధులు, వారి ఏజెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో (పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గంతో కలిపి) 15 లక్షల 96 వేల 916 మంది ఓటర్లు వున్నారని, 4449 మంది సర్వీసు ఓటర్లు కలరని చెప్పారు. 1828 పోలింగ్ కేంద్రాలు వున్నాయన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 1859 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1927 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 7480 మంది ఇత పోలింగ్ అధికారులు వున్నారని మంది 85 సం.లు నిండిన, దివ్యాంగులైన ఓటర్లనుండి ఫారం-12 హెూమ్ ఓటింగ్ కు ధరఖాస్తు చేయగా 880 మంది హెూమ్ ఓటింగ్ ను వినియోగించుకున్నట్లు చెప్పారు. అత్యవసర సేవలకు చెందిన 1340 మందికి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వగా ఇప్పటి వరకు341 మంది వోటువేసి తిరిగి పంపించారని తెలిపారు. ఎన్నికల విధులలో వున్న 11,518 మంది పోస్టల్ బ్యాలట్ తీసుకోగా 6వ తేదీ నాటికి వారిలో 5126 మంది ఓట్ చేసారన్నారు. పార్లమెంటుకు పోటీ చేయుచున్న అభ్యర్ధులందరూ తమ బూత్ఏజెట్లను నియమించాలన్నారు. ఇతర నియమ నింబంధనలను గూర్చి వివరించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. బి.దయానిధి, నోడల్ అధికార్లు ఎపిఎంఐపి ఏడి జి.వి.లక్ష్మి, మత్స్యశాఖ డిడి పి.ప్రసాదు, పశుసంవర్ధక శాఖ జెడి బి.ప్రసాదు, డిఎంఅండ్ హిచ్ వో ఏ.హేమంత్, సిపివో జి.రామారావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, వివిధ అభ్యర్థుల ఏజెంట్లు పి.ఉమాదేవి (బిఎస్పి), వి.అభిషేక్ (కాంగ్రెస్), పి.ప్రకాశరావు పిరమిడ్ పార్టీ ఎం.సంగీత్ (బి.జె.పి), ఎ.అనిల్ కుమార్ (వైసిపి), ఎస్.కె. భాషా (ఇండిపెండెంట్) తదితరులు పాల్గొన్నారు

## వికలాంగుడు సోములకి వీలుచైర్ అందజేసిన గోపిబాబు



పద్మనాభం, మే7,మేజర్ న్యూస్: మండలంలో గందవరం గ్రామానికి చెందిన దివ్యాంగుడు విల్లంకి సోములకి అనంత పద్మనాభ స్వామి సేవా సంస్థ తరుపున మంగళవారం ఆసంస్థ అధ్యక్షుడు దంతులూరి గోపాలకృష్ణమూర్తిరాజు ( గోపిబాబు) పది వేల రూపాయల విలువ గల వీలుచైర్ ను అందజేసారు. గ్రామ ఎంపిటీసీ రమణరాజు కోరిన మేరకు గోపిబాబు స్పందించి తమ సంస్థ తరుపున ఈ వీలుచైర్ ను అందజేసారు. అయితే సోముల కొడుకు సన్యాసిరావు కూడా గతంలో లారీ ప్రమాదానికి గురై వికలాంగుడు కావడంతో బాదాకరమని గోపిబాబు అన్నారు. అయితే కష్టకాలంలో ఉన్న దివ్యాంగుడు సోములకి వీలుచైర్ ను అందజేసిన గోపిబాబును గ్రామ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ రమణరాజు, నాయకులు నెలవాడ స్వామినాయుడు, జుత్తాడ గణేష మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు పుప్పాల రమణ, పాల్గొన్నారు.

## అనకాపల్లిలో భరత్ గెలుపు ఖాయం

**ఉత్సాహంగా ఎన్నికల ప్రచారంలో భరత్.**



అనకాపల్లి, మే 7, మేజర్ న్యూస్: అనకాపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ గెలుపు దాదాపుగా ఖాయం అయ్యింది. జగనన్న మార్క్ అనకాపల్లి మండల ప్రాంతంలో ఎక్కడకి వెళ్ళినా జననేత జగన్ అన్నకే మా ఓటు అంటూ ఓటర్లు జే జే లు కొడుతున్నారు. దీంతో అనకాపల్లి మండలంలోని వైఎస్ఆర్సీపీ జెండా మరోసారి ఎగురనుంది. అనకాపల్లి మండలం, గోపాలపురం, సి హెచ్ ఎన్ అగ్రహారం, మార్టూరు గ్రామాలలో వైఎస్ఆర్సీపీ ఎంఎల్ఏ అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. పెద్ద ఎత్తున ఈ ప్రాంత ప్రజలు భరత్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో మహిళలు భరత్ కు హారతులు ఇస్తూ ఆయన విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి ఎంతో మేలు చేశారని చెప్పారు. పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేశారని జగన్మోహన్ రెడ్డి మళ్ళీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి మరింత మేలు జరుగుతుందని అన్నారు. తనను అనకాపల్లి నుంచి గెలిపిస్తే ఈ ప్రాంతంలో ఉన్న అనేక సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఆహ్వానిస్తున్నారని భరత్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డ్ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద్, గ్రామ సర్పంచులు, ఎంపిటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా వైసిపి ఎన్నికల ప్రచారం



పరవాడ, మే 7, మేజర్ న్యూస్ :వైసిపి ప్రభుత్వం లో సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటికే వస్తున్నాయని వైసీపీ సీఈసీ సభ్యులు పైలా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం స్థానిక బీసీ కాలనీలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్ రాజ్ ,ఎంపీ అభ్యర్థి ముత్యాల నాయుడు లకు ఓటు వేయాలంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి మాట్లాడుతూ జగన్ అన్న నవరత్నాల పథకాల ద్వారా పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. అలాగే గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని మండల కార్యాలయాలకు వెళ్లకుండా గ్రామసచివాలయాల్లోని అన్ని పనులు పూర్తయ్యే విధంగా జగనన్న చేశారని అన్నారు. దేశంలోని విజయవంతమైన సౌకర్యవంతమైన ప్రజాపాలనకు వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేశారని ఇదిఎంతో పటిష్టంగా ఉపయోగపడుతుందని దేశం మొత్తం మీద అన్ని రాష్ట్రాల్లో వినిపిస్తున్న మాట అని అన్నారు వాలంటీర్ రూపంలో సామాజిక పెన్షన్లు ఇతర ప్రభుత్వ సదుపాయాలు ప్రజలకు ఇంటి వద్ద కల్పించార నీ అన్నారు. రేషన్ సరుకుల కోసం సుదీర ప్రాంతంలో ఉన్న రేషన్ డిపోలకు వెళ్లకుండా ఇంటి వద్దకే రేషన్ వాహనం ద్వారా సరుకులు అందించడం వంటి కార్యక్రమాల ద్వారా జనాల మనసుల్లో వైయస్సార్ పార్టీ చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్ రాజ్ కు ,అనకాపల్లి ఎంపీ అభ్యర్థి ముత్యాల నాయుడు కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను ను కోరుతున్నాం అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చుక్క రామ నాయుడు, ఉప సర్పంచ్ బండారు రామారావు, వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఏర్పాట్లపై ఉద్యోగుల హర్షం

**అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున**

**ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించిన ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్**

విశాఖపట్టణం, మే 07 : ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో భాగంగా జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేసింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున ఆదేశాల మేరకు ఏడీసీ, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నోడల్ అధికారి కె.ఎస్. విశ్వనాథన్ దగ్గరుండి ఏర్పాట్లను సమీక్షించారు. మూడు రోజుల పాటు జరిగిన ఓటింగ్ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు. ఓటు వేసేందుకు వచ్చే ఉద్యోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, ఎండ వేడిమి తగలకుండా షామియానాలు, వేచి ఉండేందుకు అనువుగా కుర్చీలు ఇతర వసతులు కల్పించారు. ఓటు వేయటంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉద్యోగులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఆంధ్రా యూనివర్శిటీ తెలుగు, ఇంగ్లీషు మీడియం పాఠశాలల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. వారికి సహకరించేలా వాలంటీర్లను నియమించారు. ఎవరి ఓటు ఎక్కడ ఉంది.. ఎవరు ఎక్కడికి వెళ్లాలి అనే అంశాలపై వాలంటీర్లు ఉద్యోగులకు అన్ని విధాలుగా సహకరించారు. రెండు రోజుల పాటు జరిగిన ప్రక్రియలో ఉద్యోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్ దగ్గరుండి ప్రక్రియను పర్యవేక్షించారు. వరుసుగా రెండు రోజుల పాటు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. అధికారులకు, సిబ్బందికి పలు అంశాలపై మార్గనిర్దేశం చేశారు. కొంతమంది ఉద్యోగులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపై వెనువెంటనే స్పందించి తక్షణ చర్యలు తీసుకున్నారు.

నాలుగో రోజు కూడా అదే ఉత్సాహంతో ఓటు వినియోగించుకోవాలి : జిల్లా కలెక్టర్

మొదటి మూడు రోజుల పాటు జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో ఉద్యోగులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. జిల్లాలో పని చేస్తున్న ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేశామని వారు ఓటు హక్కు వినియోగించేందుకు అనువుగా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. మూడో రోజు మిగిలిన ఉద్యోగులంతా రెండు



రోజులు ప్రదర్శించిన మాదిరిగానే ఉత్సాహం ప్రదర్శించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని ఉద్యోగులంతా తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఇదిలా ఉండగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో భాగంగా జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లపై పలువురు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. వారి అభిప్రాయాలను వెల్లడించారు.

ఆనందంగా ఓటు వేశాను...

: వి. మానస, పంచాయితీ కార్యదర్శి, మల్లోదుపాలెం పంచాయతీ, సబ్బవరం.

అధికారులు నాకు అప్పగించిన విధులను నిర్వర్తిస్తూనే ఓటు హక్కును సద్వినియోగం చేసుకోగలిగాను. ఫాం-12 ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం ఆంధ్రా యూనివర్శిటీ ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో చాలా ఆనందంగా నా ఓటు హక్కును వినియోగించుకున్నాను. యంత్రాంగానికి ధన్యవాదాలు.

సిబ్బంది ఎంతో సహకరించారు

బి.ఎల్. శ్రీదేవి, ఉపాధ్యాయురాలు, చంద్రపాలెం జడ్పీ హైస్కూల్

నా ఓటు హక్కు అనకాపల్లి జిల్లా యలమంచిలిలో ఉంది. ప్రస్తుతం చంద్రపాలెం జడ్పీ హైస్కూల్ లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఫాం-12 ద్వారా దరఖాస్తు చేసుకున్నాను. అప్పుడు ఇప్పుడు సిబ్బంది అన్ని విధాలుగా సహకరించారు. వారందరికీ ధన్యవాదాలు. జిల్లా యంత్రాంగం ద్వారా చేసిన ఏర్పాట్లు చాలా బాగున్నాయి. సహాయకులు మా ఓటు ఎక్కడుంది.. మేం ఓటు ఎక్కువ వేయాలి అనే అంశాలపై బాగా సహకరించారు.

## పేదల పొట్టకొడుతున్న చంద్రబాబు.

**రైతులు, విద్యార్థులు, మహిళలపై చంద్రబాబు కక్షసాధింపు.**

**ఆసరా, చేయూత, విద్యాదీవెన, ఇన్పుట్ సబ్సిడీల కింద నిధుల విడుదలను అడ్డుకున్న చంద్రబాబు.**

**బీజేపీతో పొత్తు ఈసీపై ఒత్తిళ్లు, డీబీటీ విడుదలకు అడ్డంకులు.**



అనకాపల్లి, మే 7, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని పేదలపై చంద్రబాబు కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని, అమల్లో ఉన్న పథకాల కింద ప్రజలకు డీబీటీ అందకుండా చంద్రబాబు కుట్రలు పన్నారని డిప్యూటీ సిఎం, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు అన్నారు. అనకాపల్లి వైఎస్ఆర్సీపీ ఎంపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీతో పొత్తు తర్వాత మారిన పరిస్థితులను అడ్డుపెట్టుకుని దారుణాలకు చంద్రబాబు ఒడిగడుతున్నారన్నారు. చంద్రబాబు ఫిర్యాదులతో డీబీటీ పథకాల కింద నిధుల విడుదలకు ఈసీ నిరాకరిస్తోందని, ఎన్నికల కమిషనా లేక ఎన్డీయే కమిషనా అనే అనుమానం రాష్ట్ర పజలకు కలుగుతోంది అన్నారు. ఎందుకంటే చంద్రబాబు ఫిర్యాదులు ఇవ్వడం, వెంటనే ఆ ఫిర్యాదులు పట్టుకుని నిజానిజాలతో సంబంధం లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. వాలంటీర్ల ద్వారా వృద్ధ్యాప్యంతో కదల్లేని పరిస్థితుల్లో ఉన్న వారికి ప్రతినెలా పింఛన్ ను వారి ఇంటి వద్దకే అందిస్తుంటే, కేవలం చంద్రబాబు, వారి ముఠా ఫిర్యాదులను అడ్డంపెట్టుకుని అడ్డుకున్నారన్నారు. పింఛన్లు తీసుకోవడానికి మండుటెండల్లో లక్షలమంది అవస్థలు పడుతున్నారని, ప్రాణాలు కూడా కోల్పోతున్నారని అన్నారు. ఈ విషయంలో చంద్రబాబు దుష్ట పాత్ర పోషించారని హేళన చేశారు. చంద్రబాబు ఫిర్యాదులపై ఈసీ నిర్ణయం తీరు ఎట్టి పరిస్థితుల్లోనూ సమంజసం కాదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోందన్నారు. ఇక్కడితో ఆగిపోలేదని ఐదేళ్లుగా అమలవుతున్న డీబీటీ పథకాల విషయంలోనూ కూడా చంద్రబాబు, వారి ముఠా ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని నిధుల విడుదలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ పథకాలేవీ కూడా కొత్తవి కావు అని ఐదేళ్లుగా అమల్లో ఉన్నవని, పైగా ఇవి చివరి దశకు వచ్చిన పథకాలని, ఇలాంటి పథకాల కింద నిధులను అడ్డుకోవడం అన్యాయమన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ రూపొందించిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఐదో సెక్షన్ పాయింట్ 2లో నిబంధన స్పష్టంగా చెప్తోందని, అమల్లో ఉన్న పథకాలు. అందులోనూ ముగింపు దశకు వచ్చిన పథకాల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టంగా చెప్తున్నప్పటికీ... పేదల వ్యతిరేక అయిన చంద్రబాబు తన ఎత్తులను, జిత్తులను ప్రయోగించి, ఈసీపై ఒత్తిడి తెచ్చి అడ్డుకున్నారని, దీనివల్ల లక్షల మంది ఇబ్బందుల్లో పడ్డారన్నారు. ఫీజు రియింబర్స్మెంట్, దాదాపు 9,44,665 మంది విద్యార్థులు విద్యాదీవెన, ఇన్పుట్ సబ్సిడీ, చేయూత, ఈబీసీ నేస్తం, ఆసరా కింద ఇవ్వాల్సిన మిగులు నిధులను కూడా ఇవ్వనీయకుండా చంద్రబాబు అడ్డుకున్నారన్నారు. ప్రజలందరికీ మేము ఒకటే విజ్ఞప్తి చేస్తున్నామని ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై మీరు రెండుసార్లు బటనొక్కి ఓటు వేయండి, జూన్ 4 తర్వాత మళ్లీ జగనన్న వస్తారు, ఈ డబ్బులు అన్నీ కూడా మీమీ ఖాతాల్లో వేస్తారని భరోసా ఇచ్చారు. ప్రజలెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి, జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ కొండా రాజీవ్ గాంధీ, డాక్టర్ విష్ణు మూర్తి తదితరులు పాల్గొన్నారు

# వివాహితుడు అదృశ్యం

భీమునిపట్నం, మే 07, మేజర్ న్యూస్ : జీవీఎంసీ 4వ వార్డు జె. వి. అగ్రహారం కు చెందిన వివాహితుడు అదృష్టం అయ్యాడు. భీమిలి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జె. వి. అగ్రహారం కు చెందిన చుక్కా అప్పలనాయుడు (35) పెయింటర్ గా పని చేస్తున్నాడు. ఆయనకు 15 సంవత్సరాల క్రితం భవానితో వివాహమైంది. అప్పటి నుండి ఇద్దరు బాగానే ఉంటూ అప్పుడప్పుడు చిన్న చిన్న గొడవలు పడేవారు. భవాని ఈ నెల 5న పనికి వెళ్లి తిరిగి సాయంత్రం 6గంటలకు ఇంటికి వచ్చేసరికి ఆమె భర్త ఇంట్లో కనిపించక పోయేసరికి వాళ్ళ అత్తను భర్త గురించి అడగడంతో ఆమె నువ్వు వెళ్లిన వెంటనే అప్పలనాయుడు కూడా బైక్ పై వెళ్లాడని చెప్పడంతో భర్త కోసం అప్పటినుండి వెతికిన ఆయన ఆచూకీ దొరకపోవడంతో భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. చుక్క భవాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## మన్యం వీరుడు అల్లూరి వర్ధంతి సందర్భంగా పుస్తకాలు పంపిణీ

విశాఖపట్నం, మే 17 మేజర్‌న్యూస్:విప్లవ వీరుడు, మన్యం వీరుడు అల్లూరి. సీతారామరాజు గారి వర్ధంతి కార్యక్రమాన్ని వివేకానంద సంస్థ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్.%జ.వీ.ూ%. జహీర్ అహ్మద్ గారు,%్.ా.=.జూ%. దక్షిణ నియోజకవర్గ పరిశీలకులు ద్రోణం రాజు. శ్రీ వాత్సవ గారు ముందుగా అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వివేకానంద సంస్థ ట్యూషన్ విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గారు మాట్లాడుతూ సాయుధ పోరాటం వల్లనే దేశానికి స్వతంత్రం వస్తుందని, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం జరిపి ప్రాణాలు అర్పించిన విప్లవ వీరుడు అల్లూరి. అలాంటి దేశభక్తి విద్యార్థులందరిలో ఉండాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సభ్యులు సత్తిబాబు, మహిళా సభ్యులు, సంస్థ ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.



## 79వార్డు లంకెలపాలెం లో వైసీపీ నుండి జనసేన లో చేరికలు



పరవాడ ,మే 7 ,మేజర్ న్యూస్ వైయస్సార్సీపి పార్టీలోఇటీవలే లంకెలపాలెం బిసి సెల్ అధ్యక్షులు గా నియమితులు అయిన ఎడ్ల అప్పారావు పెందుర్తి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు ని మర్యాద పూర్వకంగా కలుసుకుని జనసేన పార్టీలో చేరారు. అప్పారావుతోపాటు కాలనీకి చెందిన 30 కుటుంబాల వారు జనసేన పార్టీలో చేరారు . మీరందరికి ఒక కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు జనసేన కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల మాట్లాడుతూ తమ పార్టీలో చేరిన అప్పారావుకు తగిన గుర్తింపు ఉండే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామ గోవింద్ యడ్లసత్యనారాయణ ,యడ్ల రామారావు మరియుయడ్ల కృష్ణ,యడ్ల నర్సింగరావు,యడ్ల బాబు,ఆడివరపు, శ్రీను,ఆడివరపు ముత్యాలుతదితరులు పాల్గొన్నారుకలవటం జరిగింది కాలనీ నుంయడ్ల అప్పారావు గారి ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులు సుమారు 30 కుటుంబాలు జనసేన పార్టీ లో చేరడం జరిగింది వీరు జరిగింది, రమేష్ బాబు గారు మాట్లాడుతూ యడ్ల అప్పారావు కి మండలంలో మంచి గుర్తింపు ఉండేలా చూస్తామని మాటిచ్చారు.

# చంద్రబాబును గెలిపిస్తే మళ్లీ అగ్రస్థానంలో ఆంధ్ర



విశాఖపట్నం, మే 7: అనుభవజ్ఞుడైన విజనరీ నాయకుడు చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మళ్లీ అగ్ర స్థానానికి చేరుకుంటుందని భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు చెప్పారు. అయిదేళ్లలో పాతాళానికి పడిపోయిన రాష్ట్ర ప్రతిష్టను కాపాడాలంటే కూటమిని గెలిపించాలని కోరారు. భీమిలి మండలం అమనాం, మజ్జివలస, మజ్జిపేటల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ మద్య నిషేధం పేరుతో మహిళలను మోసం చేశారని, ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి మహిళా లోకం సిద్ధంగా ఉందన్నారు. మద్యం ధరలు మూడు రెట్లు పెంచి, ఆరోగ్యాన్ని హరించే నాసిరకం మద్యాన్ని అమ్ముతున్నారని మండిపడ్డారు. మద్యం పై వచ్చే ఆదాయాన్ని ,25 ఏళ్లకు తాకట్టు పెట్టి అప్పు తీసుకువచ్చారని చెప్పారు. 2 వేల పెన్షన్ ను

**భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా**

అధికారంలోకి రాగానే 3 వేలు చేస్తానని ఎన్నికల హామీల్లో ఊదర గొట్టిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఏడాదికి 250 మాత్రమే పెంచి అవ్వా తాతలకు 27,500 నష్టం చేకూర్చారని విమర్శించారు. ఇంట్లో పిల్లలందరికీ అమ్మ ఒడి వస్తుందని చెప్పి కేవలం ఒకరికి మాత్రమే ఇస్తున్న జగన్ మాట తప్పాడని తెలిపారు. కూటమి ప్రభుత్వం రాగానే ఎలాంటి కోతలు లేని సంక్షేమ పథకాలను అందిస్తుందని భరోసా ఇచ్చారు. 3 వేల పెన్షన్ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి 4 వేలు చేసి, జూన్ లో 7 వేలు ఇస్తామన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకం కింద 15 వేలు చొప్పున అందజేస్తామని వెల్లడించారు. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, 18బీఏళ్లు దాటిన మహిళలకు నెలకు 1,500 భృతి, నిరుద్యోగులకు నెలకు 3 వేల భృతి ఇవ్వనున్నట్టు చెప్పారు. సినీ నటి నమిత మాట్లాడుతూ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావును, పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి శ్రీ భరత్ ను అఖండ మెజారిటీతో గెలిపించారని కోరారు. గ్రామాల్లో గంటాకు స్థానిక నాయకులు బాణాసంచా కాలుస్తూ మేళ తాళాలతో స్వాగతం చెప్పారు. గజ మాలలతో సత్కరించి అభిమానం చాటుకున్నారు. కార్యక్రమంలో భీమిలి టిడిపి ఇంచార్జ్ కోరాడ రాజబాబు తో పాటు మండల పార్టీ అధ్యక్షులు డి.ఎ.ఎన్. రాజు చుక్క ఆదిరెడ్డి, దంతులూరి నరసింహ సత్యనారాయణ రాజు, కంబపు శివకుమార్ మరగడ రఘురామిరెడ్డి, జనసేన నాయకులు మునకాల అనిల్ కుమార్, కర్రి సూరిబాబు, మజ్జివలస నాయకులు నీలాపు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నూకాంబిక అమ్మవారి నెల పండుగ

అనకాపల్లి, మే 7, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు, కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి అనకాపల్లి గవరపాలెంలో వెలిసియున్న శ్రీ నూకాంబిక అమ్మవారి నెల పండుగ సందర్భంగా మంగళవారం అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

